305154 10/11/78

భద్రత ప్రధమం! ఉత్తమమైనవి కొనండి
BISON BRAND
కార్గో టార్పాలిన్స్
ఉత్పత్తిదార్లు: కార్గో టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టు బాక్స్ నెం. 6566, బెంగుళూరు—2.
ఫోన్: 69540, 67296.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
శుక్రవారం
10-11-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 205
పుటలు: 6
వెల: 30 పైసలు

అందం-ఆకర్షణ-మన్నిక వీటికలయిక.
చంద్రా ఆభరణములు నమ్మదగినవి.
H.O. చిలకలపూడి, మచిలీపట్నం-2.

చక్కెరమిల్లులస్వాధీనం: రాష్ట్రపతి ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, నవంబరు 9: చక్కెర మిల్లుల యాజమాన్యాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చే ఆర్డినెన్సును రాష్ట్రపతి నేడు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు పేరు పంచదార మిల్లుల (యజమాన్యం స్వీకరించే) ఆర్డినెన్సు 1978

చక్కెరపై కంట్రోలు రద్దు చేయబడిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘం చక్కెర పరిశ్రమ సమస్యలను పరిశీలించింది.

ఉపసంఘం పరిశీలనానంతరం రాష్ట్రపతి ఈ ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈనెల 15వ తేదీ లోగా చెరుకు ఆడించటం మొదలుపెట్టని, కొంత శాతానికి, మించి బాకీలు ఉన్న చక్కెర మిల్లులపై అజమాయిషిని ఈ ఆర్డినెన్సు ద్వారా ప్రభుత్వం చేపడుతుంది. ఈ విధంగా స్వాధీనం చేసుకున్న చక్కెర మిల్లులు ప్రభుత్వ అజమాయిషిలో మూడు ఏళ్ళ వరకు ఉంటాయి.

గత అక్టోబరు వరకు చక్కెర మిల్లులు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు రు. 53 కోట్లు.

దేశంలో ఉన్న 223 చక్కెర మిల్లుల్లో 48 పంచదార మిల్లులు వెంటనే ఈ ఆర్డినెన్సు ద్వారా ప్రభుత్వ అజమాయిషిలోకి రాగలవని ఇక్కడోక పత్రికా సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఖానుప్రతాప్‌సింగ్ చెప్పారు. ఈ మిల్లులలో 28 ఉత్తరప్రదేశ్‌లోను, రెండు బీహారులోను ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వ యాజమాన్యంలో గల 17 చక్కెర మిల్లులకు ఈ ఆర్డినెన్సు వర్తించదని ఆయన తెలిపారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకునే లోగా రైతులకు, మిల్లులు బకాయిలు చెల్లిస్తే ప్రభుత్వం సహాయం చేయగలదాఅన్న ప్రశ్నకు వాళ్ళ కష్టమైన పక్షాన బాంకులను సంప్రదించవలసినది మిల్లులకు సంబంధించిన విషయమని ఆయన సమాధానమిచ్చారు. ప్రభుత్వం జోక్యం చేసుకునే ప్రతిపాదన లేదన్నారు.

ఈ ఆర్డినెన్సు క్రింద లోపాలుగల చక్కెర మిల్లులకు ఈనెల 15వ తేదీ తరువాత నోటీసులు ఇస్తారు. ఆ మిల్లుల పంజాయిషీలను బట్టి యాజమాన్యం హస్తగతం చేసుకునే విషయంపై ఒక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది.

సముచితమైన కేసులలో, చెరకును ఆడించటానికి కొంత వ్యవధి ఇవ్వబడుతుంది. సంజాయిషీ ఇవ్వటానికి మిల్లులకు ఐదు రోజుల కనిష్ఠ వ్యవధిని ఇస్తారు.

విద్యార్థుల ఆధిక్యత

న్యూఢిల్లీ, నవంబరు 10 విల్లింగ్టన్ ఆసుపత్రి ఎస్. టి. డిక్లిని కువచ్చే పది సుఖవ్యాధి కేసులలో ఒక కేసు ఢిల్లీ విద్యార్థులదేనని ఆ ఆసుపత్రి చర్మవ్యాధి చికిత్సా నిపుణులు డా. ఆర్. ఎస్. మిశ్రా చెప్పారు.

సామాజిక ఆరోగ్య సంఘం స్వర్ణోత్సవ సభలో ప్రసంగిస్తూ సెక్సువల్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్ (సుఖవ్యాధులు) కేసుల్లో 8 శాతం సైనికులకు పోలీసులకు చెందినవని, 7 శాతం టాక్సీ డ్రైవర్లు సూటర్ వాలాల వని, 2 శాతం స్వజాతి సంపర్కం వల్ల వచ్చేవని ఆయన వివరించారు.

ఆసుపత్రికి వచ్చే రోగుల్లో చాలా మంది వివాహితులని, వారికి సుఖవ్యాధులు వేశ్యల నుంచి సంక్రమించాయని డా. మిశ్రా తెలిపారు.

20 నుంచి 25 ఏళ్ళ వయస్సుకల వారిలోనే ఎస్. టి. డి. కేసులు కు వగా కనపడుతున్నాయని ఆయన అన్నారు.

గర్భనిరోధక మాత్రలు, గర్భవిచ్ఛేద సూత్రాలు వలన వేశ్యలకు ఎస్.టి.డి. ఎక్కువ అవుతున్నాయల్లారు.

జనతా ప్రభుత్వాన్ని గద్దెదించే పని మాది కాదు: శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ, నవంబరు 9: జనతా ప్రభుత్వాన్ని కట్లోలపరచటం గాని, గద్దె దించటం గాని తమ అభిమతం కాదని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టం చేశారు.

పాలకపక్షం ఆ పనిని సునాయాసంగా సమర్థవంతంగా తనకు తానే చేసుకుంటున్నది కాబట్టి ఇందిరా కాంగ్రెసుకు ఆ పని చేయవలసిన అవసరం లేదని శ్రీమతి గాంధి అన్నారు.

ఇందిరాకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె జనతా పార్టీని చికాకుపరచటం లేదా అభిమతం కాకపోయినా ప్రజలకు అన్యాయం జరుగుతుంటే సహించేది లేదని, జాతీయ శ్రేయస్సును అలక్ష్యం చేయటం కూడా జరగదని హెచ్చరించారు.

పాలకపక్షాన్ని నిశితంగా విమర్శిస్తూ శ్రీమతి గాంధి జనతాపార్టీకి ఆదర్శాలు గాని, దృక్పథంగానలేవన్నారు. దేశాన్ని పరిపాలించే సామర్థ్యం తనకు లేదన్న విషయాన్ని కూడా జనతాపార్టీ బయటపెట్టుకున్నదన్నారు.

తమపార్టీ నెమ్మదిగా వ్యవహరించవచ్చునని, అయితే దేశాన్ని ఏవైపు నడిపించాలనే విషయంలో తమ పార్టీకి ఆదర్శాలు, సిద్ధాంతాలు ఉన్నాయని ఆమె అన్నారు.

ఎమర్జెన్సీ కాలంలో తప్పిదాలు జరిగిన మాట నిజమేనని శ్రీమతి ఇందిరాగాంధి అంటూ అయితే ఆ తప్పిదాలు ఎమర్జెన్సీలో సాధించిన మంచి విషయాలను ఎన్నటికీ తుడిచిపెట్టజాలవు'' అన్నారు. నిజానికి చిక్మగలూరు ఉపఎన్నికలో పార్టీకి గెలుపును సాధించి పెట్టింది 20 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపటమేనని ఆమె వివరించారు.

ప్రజలకు సోషలిజం అనే మాటకు అర్థం తెలియకపోవచ్చునని అయితే ఆ కార్యక్రమం అమలు కావాలన్ని ఆ కార్యక్రమానికి మరిన్ని విషయాలు చేర్చాలని ప్రజలు కోరుతున్నారని శ్రీమతి ఇందిర వివరించారు.

దారిద్ర్య నిర్మూలన అన్నది ఒక సుదీర్ఘమైన కార్యక్రమమని అయితే ఆ దారిద్ర్యాన్ని తగ్గించటం ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల జీవితం నుంచి దైన్యాన్ని తొలగించటం తక్షణ కర్తవ్యమని ఆమె అన్నారు.

తమపార్టీ మార్గం ప్రజాస్వామ్య మార్గమని 1977 ఎన్నికలలో తీవ్రంగా దెబ్బ తిన్నప్పటికీ తమపార్టీ ప్రజలు ఇచ్చిన తీర్పును సంతోషంగా, హుందాగా స్వీకరించిందని శ్రీమతి గాంధి అన్నారు. అయితే జనతా పార్టీ నాయకులకు ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదని, వారి రాజకీయాలు జాతీయ శ్రేయస్సుకు విరుద్ధంగా, సమాజంలోని ఉన్నత స్థాయి వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని ఆమె చెప్పారు.

తమపార్టీ ప్రజాస్వామ్యానికి, సోషలిజానికి మాత్రమే కాక గాంధేయ పథానికి కూడా కట్టుబడి ఉందని, గాంధేయ మార్గానికి, సోషలిజానికి మధ్య సంఘర్షణ ఏమీ కనిపించదని శ్రీమతి ఇందిర తెలిపారు. ఆలీఘర్, ఢిల్లీలలో జరిగిన మతకల్లోలాలను గురించి ప్రస్తావించి కాంగ్రెసు పాలనలో ఇలాంటివి జరగలేదని, ఈలాంటి పరిస్థితులలో ప్రభుత్వం తగు విధంగా వ్యవహరించటమే అందుకు కారణమని ఆమె వివరించారు. ఇలాంటి పరిస్థితులలో జనతా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, దాని అసమర్థతకు, ప్రజల మనోభావాలను అర్థం చేసుకోలేని, అశక్తతకు నిదర్శనమని ఆమె అన్నారు.

చిక్మగలూరు ఎన్నిక విషయం ప్రస్తావించి శ్రీమతి గాంధి ఇలా అన్నారు: ''శ్రీ దేవరాజ అర్సులో నాకు గల విశ్వాసాన్ని సడలించటమానికి అన్నివిధాల ప్రయత్నాలు చేశారు. ఇవి కావాలని చేస్తున్న ప్రయత్నాలని నాకు తెలుసు. కొన్నిరకాల అబద్ధాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా వ్యాప్తి చేశారు. (తనకు చెన్నారెడ్డికి మధ్య అభిప్రాయబేదం సృష్టించడానికి) ఈ ప్రచారం వల్ల ఒక్కొక్కపుడు పార్లమెంటు సభ్యులకు సైతం అనుమానాలు కలిగాయి. ఇలాంటి మాటలు ప్రజల మనోభావాలను అర్థం చేసుకోలేని, విశ్వసించవద్దని నేను వారితో చెప్పాను.

ఇందిర నాయకత్వంలో పూర్ణవిశ్వాసం: చెన్నారెడ్డి

హైదరాబాదు, నవంబరు 9: 'ఆంధ్రపత్రిక' నవంబరు 7వ తేదీ సంచికలో 'శ్రీమతి గాంధి గెలిస్తే' అనే శీర్షిక క్రింద ఒకవార్త ప్రచురించబడింది. ఇది 'హిందూస్తాన్ టైమ్స్' పత్రిక నుంచి సేకరించబడినట్లు పేర్కొన్నారు. ఈ వార్తలో ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఒక ప్రతిపక్ష పార్లమెంటు సభ్యునితో మాట్లాడుతూ శ్రీమతి గాంధి గెలుపొందాలని తమ అభీష్టమే అయినప్పటికీ ఆమె మరింత బలపడితే శ్రీ దేవరాజ అర్సును, తమను ఏమి చేస్తారో తెలియదని అన్నట్లుగా ప్రచురించబడింది.

ఈ వార్తను చదివిన ముఖ్యమంత్రి విస్మయం పొందారు. తాము అన్నట్లుగా ప్రచురించబడిన ఈ విషయాన్ని ఏ ప్రతిపక్ష పార్లమెంటు సభ్యునితోనూ అనలేదని ముఖ్యమంత్రి తెలియజేశారు. తమకు శ్రీమతి గాంధి నాయకత్వంలోనూ ఆమె విధానాలలోనూ పరిపూర్ణమైన విశ్వాసం ఉన్నదనీ తాము స్వయముగా చిక్మగలూరు నియోజకవర్గంలో పర్యటించి, ఆమె విజయానికి కృషి చేశామనీ అన్నారు. అందువల్ల పత్రికలో ప్రచురించబడిన వార్త ప్రజలను తప్పుదారి పట్టించేదే గాక దురుద్దేశంతో కూడినదని ముఖ్యమంత్రి అన్నారు.



సిరిమావో చేతలపై దర్యాప్తు నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వు

కొలంబో, నవంబరు 9: శ్రీలంక పూర్వప్రధాని శ్రీమతి భండారనాయకే మంత్రిగా, ప్రధానమంత్రిగా వున్న 7 సంవత్సరాల కాలంలో ఆమె చేసిన అక్రమాలను విచారించటానికి శ్రీలంక అధ్యక్షుడు నియమించిన ముగ్గురు సభ్యుల కమీషన్‌ను దర్యాప్తు జరుపరాదని శ్రీలంక కోర్ట్ ఆఫ్ అప్పీల్ నిషేధించింది.

కమీషన్ దర్యాప్తును నిషేధిస్తూ రిట్ జారీ చేయాలని శ్రీమతి భండారనాయకే పెట్టుకున్న దరఖాస్తును న్యాయమూర్తి డి. డబ్ల్యు. విమల్‌రత్నే మరి ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం పరిశీలించి పై విధంగా రిట్ జారీ చేసింది. అంతేకాక శ్రీమతి భండారనాయకేకు ఖర్చుల క్రింద రు. 1500 యివ్వాలని కూడ ఆదేశించింది.

తీర్పు ప్రకటించబడగానే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవటానికి అనుమతి యివ్వాలని అటార్నీ జనరల్ శ్రీ శివశివతి నోటి మాటగా అర్థించారు. ఈ అభ్యర్థనపై శుక్రవారంనాడు తీర్పు చెప్పుగలమని ధర్మాసనం ప్రకటించింది.

ధర్మాసనం తన తీర్పు ప్రకటించినప్పుడు శ్రీమతి భండారనాయకే కోర్టులో లేరు. ఆమె తరపు న్యాయవాది శ్రీ హెచ్. ఎల్. డి. సిల్వా దర్యాప్తుల చట్టం క్రింద అధ్యక్షుడు ఒక త్రిసభ్య కమీషన్‌ను నియమించారనీ, అయితే ఆ దర్యాప్తుల చట్టంలో చట్టం రాదలానికి ముందు జరిగిన విషయాలను విచారించే అవకాశం కల్పించబడలేదనీ వాదించారు. ఈ వాదంతో ధర్మాసనం ఏకీభవించింది.

శ్రీమతి గాంధికి అభినందన

చిక్మగలూరు ఉపఎన్నికలో విజయం సాధించిన శ్రీమతి ఇందిరాగాంధిని శ్రీలంక పూర్వప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే అభినందించారు. ఈ ఫలితం మీ నాయకత్వంలో భారత ప్రజలకు గల అచంచల విశ్వాసానికి నిదర్శనం. అంతేకాక ప్రగతిశీల శక్తులకు కొత్త తం యిచ్చేది. ముందు రానున్న తీవ్ర పోరాటాలలో విజయం సాధించగల బలం దీక్ష మీకు నవుకూరాలని మేము అభిలషిస్తున్నాం' అని శ్రీమతి భండారనాయకే శ్రీమతి గాంధికి పంపిన ఒక సందేశంలో అన్నారు.

క్రిందటి సంవత్సరం భారత్, శ్రీలంకలో జరిగిన ఎన్నికలలో శ్రీమతి గాంధి, శ్రీమతి భండారనాయకే తిరువురూపదచ్యుతులైనారు.

ఆలీఘర్లోకాల్పులు: 10 మంది మృతి: మరలా కర్ఫ్యూ

ఆలీఘర్, నవంబరు 9: ఆలీఘర్‌లో నిన్న కత్తిపోట్లకు, కాల్పులకు గురి అయి 10 మంది చనిపోయారు. కనీసం 12 మంది గాయపడ్డారు.

40 గంటలు అమలులో ఉన్న కర్ఫ్యూను నిన్న ఉదయం 9 గంటల నుంచి అధికారులు సడలించారు.

కర్ఫ్యూను సడలించగానే వివిధ ప్రాంతాలలో కత్తిపోట్లకు గురి అయి ఐదుగురు మరణించారు. అధికారులు వెంటనే మరలా కర్ఫ్యూను విధించారు.

సుల్తాన్—కి—సరాయ్, టర్క్‌మన్ గేట్, టవర్‌మండి, జైగంజలో రెండు వర్గాల వారు తీవ్రంగా రాళ్ళు విసురుకున్నట్లు, కాల్పులు జరుపుకున్నట్లు సమాచారం అందింది.

సరాయ్‌కబ(టర్క్‌మన్ గేట్ ప్రాంతం)లో రాష్ట్రీయ సాయుధ పోలీసు దళాలు జరిపిన కాల్పులలో ఐదుగురు మరణించారు.

రక్షణ పరికరాల ఉత్పత్తిలో పరిశోధన ప్రాధాన్యత: రామ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9: రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వీయ గతిని పరిశోధన విస్తృతం చేయాలని, రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి సాయంత్రం ఇక్కడ వక్కాణించారు.

హిందూస్తాన్ ఏరోనాటిక్స్ కర్మాగారంలో 'సిరమిక్ బ్రేక్‌పాడ్' సముదాయానికి రక్షణ మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ శాస్త్ర విజ్ఞానం నిరంతరమూ కొత్త పుంతలనుతొక్కుతున్నదృష్ట్యా, పరిశోధన కూడా నిర్విరామంగా జరగాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షత వహించారు.

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ రక్షణోత్పత్తులకు సంబంధించి, నిరంతర పరిశోధన జరుగకపోతే దేశం వెనుకకు బడిపోగలదని అన్నారు.

సిరమిక్ బ్రేక్‌పాడ్‌లో సైనికుడి దళానికి చెందిన 'మిగ్' పోరాట విమానాలకే గాక, వాణిజ్య విమానాలకు కూడా ఉపయోగపడగలవని, ఈ సంస్థ సాధించిన విజయాల్లో మరో ముందడుగు వేసినట్లు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

మిగ్ విమానాల ఉత్పత్తికి సోవియట్ యూనియన్ అందజేసిన సహకారానికి రక్షణమంత్రి కృతజ్ఞత తెలియజేశారు.

రక్షణ ఉత్పత్తులలో పూర్తి దేశీయ సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకోడాన్ని లక్ష్యంగలమని, ఇటీవల తాము మూడు నెల్లనప్పుడు సోవియట్ ప్రభుత్వం హామీయిచ్చిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెల్పారు.

'మిగ్—బిస్ విమానాల ఉత్పత్తికి ఇటీవల మనదేశం రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నదని రక్షణమంత్రి వెల్లడించారు.

హిందూస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థ సాధించిన ప్రగతిని రక్షణమంత్రి ప్రశంసించారు. బ్రేక్‌పాడ్ ల ఉత్పత్తిని రూపొందించి, అమలు చేసిన డి. ఎం. ఆర్. లేబరేటరీస్ శాస్త్రజ్ఞులను, సాంకేతిక నిపుణులను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రశంసించారు.

ఈ సందర్భంగా డి. ఎం. ఆర్. లేబరేటరీలు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థ మధ్య సమన్వయాన్ని రక్షణమంత్రి శ్లాఘించారు.

గవర్నర్ శ్రీ అబ్రహాం ప్రసంగిస్తూ మిగ్—21 రక్షణ విమానాలు అవసరమైన క్షేత్రస్థాయికరణాలను హిందుస్తాన్ ఏరోనాటిక్స్ ఉత్పత్తి చేస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. దేశరక్షణ శాస్త్ర విజ్ఞాన పరిధిలో ఈ సంస్థలు తలమానికం కావడం ముదావహమని గవర్నర్ అన్నారు.

హిందూస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థలో ఉత్పత్తి అయిన పరికరాలకు విడిభాగాలు తయారు చేయడం ప్రోత్సాహకరమని ఆయన అభినందించారు.

రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించవలసిన అవసరాన్ని శ్రీ అబ్రహాం వక్కాణించారు.

తొలుత హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ అధ్యక్షుడు ఎయిర్ మార్షల్ ఎస్. జె. దస్తూర్ స్వాగతం చెప్పారు. రక్షణమంత్రిత్వశాఖ సలహాదారు డాక్టర్ త్రిశతి రాజారామన్న డి.ఎం.ఆర్.ఎల్. ఎల్. హైదరాబాద్ విభాగం డైరెక్టర్ డాక్టర్ అరుణాచలం ప్రసంగించారు.

చైనా, పాక్ వైఖరులు

హైదరాబాదు, నవంబర 9: పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను సహకారాన్ని మనం గాఢంగా వాంఛించి, అందుకు కృషి చేస్తున్నప్పటికీ, పూర్వ అనుభవాల దృష్ట్యాను, భౌగోళిక, ఆర్థిక కారణాల వల్ల భారతదేశం రక్షణ సన్నద్ధత విషయంలో ప్రమత్తంగా ఉండ జాలదని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు.

సికిందరాబాదులోని ఎయిర్ వార్‌ఫేర్ కాలేజీలో గురువారం నాడు ప్రసంగిస్తూ, జీవన ప్రమాణాలను పెంచే పోరులకు, మెరుగైన, జీవన సౌకర్యాలను కల్పించడం జాతి ప్రాథమిక లక్ష్యంగా మనం భావిస్తున్నామని, పొరుగుదేశ ప్రభుత్వాలు కూడా ఇదే పంథా అనుసరిస్తున్నాయనే నమ్మకంతో స్నేహ సహకారాల అభివృద్ధికి మనమే చొరవ చూపి ప్రయత్నిస్తూ వచ్చామని ఆయన అన్నారు. అయితే స్వాతంత్ర్యానంతరం పాకిస్తాన్, చైనాతో మన అనుభవం దృష్ట్యా రక్షణ సన్నద్ధతను మనం విస్మరించ జాలమని శ్రీ జగ్‌జీవన్ వివరించారు.

చైనా, పాకిస్తాన్‌తో సంబంధాల మెరుగు దలకు జరుగుతున్న కృషి ఆశాజనకంగా ఉన్నందుకు సంతోషం కలుగుతున్నా, పాకిస్తాన్ విదేశాంగశాఖ సలహా దారు శ్రీ ఆగాషాహి ఇటీవల కాశ్మీరు గురించి చేసిన ప్రకటన, ఆదేశం అవసరాలకు మించి సైనిక శక్తి పెంచుకోవడం, టిబెట్టులో చైనా సైనికశక్తి పటిష్టత, కార కోరం మార్గం నిర్మాణం—ఈసంఘటనలు పొరుగు దేశాలు మన వలెనే స్నేహ సహకారాలను కోరుతున్నాయా అనే అనుమానానికి ఆస్కారం కలుగుతుందని శ్రీ జగ్ జీవన్ పేర్కొన్నారు.

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నగరంలో కొన్ని కార్యక్రమాలలో పాల్గొనడానికి ఉదయం ఐ, ఎ. యస్ విమానంలో ఇక్కడికి వచ్చారు.

రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పి. గంగారెడ్డి, పి. దాస్, జనతాపార్టీ నాయకులు శ్రీ లచ్చన్న, డిప్యూటి స్పీకర్ శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి ఇంకా అనేకమంది విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు.

26 గురు ప్రొఫెసర్లు రాజీనామా: వేయిమంది మూకుమ్మడి శెలవు

హైదరాబాద్, నవంబరు 9 ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సైన్సు కళాశాల ప్రొఫెసర్లపైన విద్యార్థులు దాడి జరిపిన సంఘటనపై ఒయుటిపి అత్యవసర సమావేశం జరిపి శుక్రవారంనాడు విశ్వవిద్యాలయ ఆవరణలోని కళాశాలాధ్యక్షులు, ఇతర చోట్ల ఉన్న విశ్వవిద్యాలయ కళాశాలాధ్యాపకులు వెయ్యి మంది మూకుమ్మడిగా ఒక దినం నిరసనగా సెలవు పెట్టడానికి తీర్మానించారు.

సమావేశానంతరం 500 మంది అధ్యాపకులు విద్యార్థులు కలిసి వైస్‌చాన్సలరును కలుసుకొని నిరసనను తెలిపే తీర్మానంతోపాటు 26 ప్రొఫెసర్ల రాజీనామాలనుకూడా అందచేశారు.

కాంపస్ ఆవరణలో ఇటువంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారిఅని చెబుతూ విద్రోహచర్యలు కావించిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైస్ చాన్సలర్ ప్రదర్శకులకు హామీఇచ్చారు.

ఇందిర గెలుపు రాజకీయ శక్తులపై ఎట్టి ప్రభావాన్ని చూపదు: ప్రధాని

గౌహతి, నవంబరు 9: శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటుకు ఎన్నిక కావడంతో దేశంలో రాజకీయ శక్తుల బలాబలాలు తారుమారు కాగలవనే వాదాన్ని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ త్రోసిపుచ్చారు.

ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, చిక్మగళూరు ఉపఎన్నికలో పరిణామానికి తాను ఎట్టి ప్రాధాన్యతను ఇవ్వడం లేదని చెప్పారు.

శ్రీమతి గాంధి ఎన్నిక కావడం జనతా పరిస్థితిని సమైక్యతను పటిష్టం చేయడం ఏమిటి? అని ప్రధాని ఎదురు ప్రశ్న వేశారు.

జనతా పార్టీ నాయకుల విభేదాలు లోగడ ప్రకటించిన విధంగా పదేపదే సర్దుబాటు చేసుకోబడరాయని అయన అన్నారు.

అభిప్రాయ భేదాలు ఐక్యం ఉన్నట్లు నూహిస్తాయని, అంటే ఒకే సారి అని నాశనాన్ని కూడా తెచ్చి పెడతాయని చెప్పారు.

పత్రికాగోష్ఠి జరిగిన ఇరవై నిమిషాల సేపు ప్రధాని ఉల్లాసంగా కనిపించారు. తాను ప్రశాంతంగా, కలత చెందకుండా ఉంటున్నానని కష్టపడి పనిచేయడానికి బలాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు.

సరిహద్దు సమస్యలను సరిస్సరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన శాంతియుత ప్రాంతం ముఖ్యమంత్రులను కోరారు.

అస్సాంకు ఇవ్వబడుతున్న ఆర్థికసహాయం గురించి ప్రస్తావించగా అన్ని రాష్ట్రాలు ఎలా నిధులు కావాలని అడుగుతున్నాయని ప్రధాని తెల్పారు.

ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణ! ఎం.పి.ల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 9: ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణ పై అర్థికశాఖ పార్లమెంటరీ సలహా సంఘంలో నివర్శలు రేగాయి. లాభార్జన తగ్గిందని, ఉత్పత్తి పెరిగిన సందర్భాలలో కూడా ఇది కనుపిస్తోందని సభ్యులు వాదించారు. ప్రభుత్వ రంగ సంస్థల బ్యురోపరిధిని విస్తృతం చేయవలసిందిగా కోరారు, లాభార్జన తగ్గుదల, ఉత్పాదక శక్తి లక్ష్యాలు పెరుగుదల, నిర్వహణ లోపాలన్నవి పరిశీలనకు వచ్చాయి. మరిన్ని సమావేశాలు తిరిగి పెట్టాలని.

నాయకత్వంపై తిరుగుబాటు: జనతా ఎం. పి. లకు రాజ్‌నారాయణ్ విజ్ఞప్తి

అలహాబాదు, నవంబరు 9: జనతాపార్టీ ప్రభుత్వం పార్టీ ఇచ్చిన వాగ్దానాలను సత్వరం అమలు పరచడానికి సమర్థంగా, సక్రమంగా పని చేయకపోతే, ప్రజలు ఎంతోకాలం వోపికపట్టి వూరుకోరని మాజీ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ నారాయన్ హెచ్చరించారు.

ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పుడు పనిచేస్తున్న పద్ధతిలో ప్రభుత్వం పెద్ద సమస్యలు వేటినీ పరిష్కరించలేదని, పని చేసే పద్ధతిని మార్చుకుంటే మంచి ఫలితాలు రాగలవని చెప్పారు.

ప్రభుత్వం బాగా పనిచేయక పోయినా, అసలు పనిచేయక పోయినా అట్టి ప్రభుత్వాన్ని ఏదేశమూ భరించలేదని, ప్రస్తుత పరిస్థితి కొన సాగితే ప్రజలు ప్రభుత్వంలో మార్పు తేవడానికి బలవంతంగా పర్యాలు తీసుకోవలసి వస్తుందని తెల్పారు.

ప్రస్తుత నాయకత్వం క్రింద ఎన్నికలలో పోటీ చేస్తే చిక్‌మగలూరులో శ్రీమతి గాంధి చేతిలో వోడిపోయిన శ్రీ వీరేంద్ర పాటిల్ గతే పడుతుందని పార్లమెంటు సభ్యులు గుర్తించాలని శ్రీ రాజనారాయన్ చెప్పారు. అందువల్ల వారు తిరుగుబాటు జరపాలని, తమ నాయకులు రాజీనామా చేయాలని కోరాలని ఆయన సూచించారు.

ఈ ప్రతిపాదనను తానుపార్టీ సహచరుల ముందు ఉంచుతానని, దానిని ఆమోదించడం కాని, స్వీకరించడం కానీ వాళ్ళ ఇష్టమని అన్నారు.

కాంగ్రెసు (ఐ)లో చేరడానికి కాంగ్రెసు ఎం. పి.ల హామీ

బెంగుళూరు నవంబరు 9: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలలో ఎక్కువ మంది కాంగ్రెసు (ఐ)లో చేరుతామని శ్రీమతి ఇందిరాగాంధికి హామీయిచ్చారని సి. పి. పి. (ఐ) కార్యదర్శి శ్రీ కల్పనాథ్ రాయ్ నేడిక్కడ చెప్పారు.

చిక్మగళూరు ఉప ఎన్నికకు ముందే వారు వ్యక్తిగతంగానూ సమిష్టిగానూ వారు యీ హామీ యిచ్చారని ఉప ఎన్నికలో శ్రీమతి గాంధి విజయం కాంగ్రెసు వాదు అందరినీ ఏకం చేస్తుందని ఆయన చెప్పారు.

డా: కరన్‌సింగ్ శ్రీ చంద్ర జిత్ యాదవ్‌ల నాయకత్వాన గల కాంగ్రెసు వాదులు శ్రీ చరన్ నాయకత్వం లోని జనతావారితో చేతులు కలుపు తున్నారని శ్రీ కల్పనాథ్ రాయ్ ఆరోపించారు.

చిక్మగళూరులో శ్రీమతి గాంధి విజయం దృష్ట్యా లోక్‌సభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరుపాలని పునరుద్ఘాటిస్తూ, కేంద్రంలో జనతాపార్టీ జాతి ఆమోదించిన విధానాలన్నిటిని వదిలి వేస్తున్నదని శ్రీ రాజ విలేఖరుల సమావేశంలో ఆరోపించారు. జనతా పార్టీని అధికారంలో కొనసాగనిస్తే విదేశాలలో దేశ ప్రతిష్ఠ మరింత దిగజారిపోతుందన్నారు. కాలేజీ విద్యార్థిని గాయత్రి చనిపోయిన ఉజ్జే సంఘటనకు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెస్ బాధ్యులని శ్రీరాయ్ అన్నారు.

మట్టిగోడకూలి బాలిక మృతి

హైదరాబాదు, నవంబరు 9: నింబోలియా అడ్డాలోని నానామియా చేడివద ఒక మట్టిగోడ కూలగా నేడు ఒక బాలిక అక్కడిక్కడే మరణించింది.

నానామియా చేడీలోని ఒక ఇంటి తలుపు తెరుస్తుండగా గుమ్మంపై ఉన్న మట్టిగోడ కూలిపోగా 13 సంవత్సరాల బాలిక ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసు అధికారి తెలిపారు.

కాగిగూడా పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు జరుపుతున్నారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక
17-11-1978 సంచిక వెలువడినది.
కథలు:
తేడా
రమా-నేనూ-సరోజా
నీరజ పెళ్లి
మిరే చెప్పాలి

అట్టమీది బొమ్మ:
చిన్నారి చిలిపి చూపులు
సీరియల్స్:
రాగ ద్వేషాలు
ఆకర్షణ వ్యామోహం
బొమ్మల మహా భారతం
వ్యాసాలు: శీర్షికలు: టెస్ట్‌ట్యూబ్ బేబీ—వివరాలు — సైన్సులో సరదాలు; ధర్మవధం; డాక్టర్ సలహాలు; సినిమా; హైదరాబాద్ నోట్‌బుక్; లోకం పోకడ మొదలగునవి.

అనంతపురు మునిసిపాలిటీ-టెండరు నోటీసు

తూదిగువ తెల్పిన రోడ్‌రోలర్‌కై ట్రాక్టర్‌తోగల కంజంక్షన్‌లోని విడిభాగాలను సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈక్రింది సంతకందారునిచే లేక వారిచే అధికారంపొందిన అధికారిచే ది. 28—11—1978 సా. 4 గం.లకు లేక అంతకు ముందుగా కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే దినమున సా. 4—30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండరు షెడ్యూళ్ళను రు. 10.30 చెల్లించి మునిసిపల్ ఇంజినీర్‌మండి అన్ని పని దినములలో, పనివేళలలో పొందవచ్చును.

S.No,	Description	Estimate Amount	Earnest Money Deposit	Period
1.	Axiles-2 Numbers	Rs. 15,000/-	Rs. 750/-	One month
2.	Axile Wheels in and out— 4 Nos.			
3.	Wheel hub left and right— 2 Nos.			
4.	Roller back wheel teeth wheel inside— 2 Nos.			
5.	Primary drive chain 2" Picth 42 links.			
6.	Secondary drive chain 2" picth 52 links.			

అనంతపూర్,
7.11.1978

(సం) కేవపీ పెద్దాద్
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
అనంతపూర్ మునిసిపాలిటీ.

భారత ప్రభుత్వము

పోస్టు ద్వారా హిందీ నేర్చుకోండి

ఈ దిగువ తెల్పిన హిందీ కరస్పాండెన్స్ కోర్సులు క్రొత్త సెషన్ 1979 జనవరి 1 నుండి ప్రారంభించబడుతున్నవి. ఈ కోర్సులో ప్రత్యేకంగా, హిందీ మాట్లాడని డిపార్టుమెంటల్ సిబ్బందికొరకు ఉద్దేశింపబడినవి.

1. ప్రవేశ్ (క్రొత్తవారికి ఒక సం. పు ఎలిమెంటరీ కోర్సు)
2. ప్రవీణ్ (హిందీలో ఒక సం. పు కోర్సు. ఇది మాధ్యమిక పాఠశాల విద్యా స్థాయిలోనుండును)
3. ప్రాజ్ఞ (హిందీలో ఒక సం.పు అడ్వాన్సుకోర్సు. ఇది మెట్రిక్యులేషన్‌కు సమానస్థాయిలో నుండును.)

ఈ కోర్సులు మినిస్ట్రీ ఆఫ్ హోం ఆఫైర్స్‌చే నిర్వహించబడుచూటతో సరిపోలి వుండును. మరియు అదే సిలబస్ అండ్ పాఠ్య పుస్తకములపై ఆధారపడివుండును.

అర్హత:— ఈ కోర్సులలో ఈ క్రిందితెల్పినవారికి ప్రవేశము గలదు.

i) హిందీ బోధనాపథకంక్రింద మినిస్ట్రీ ఆఫ్ హోం ఆఫైర్స్‌చే హిందీ బోధనా కేంద్రములు నెలకొల్పబడిన ప్రదేశములలో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ సిబ్బంది.
ii) ఆపరేషనల్ సిబ్బంది.
iii) I అండ్ II వ తరగతి ఆఫీసర్లు.
iv) కేంద్ర పాఠశాల సంస్థల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు.
v) స్టాట్యుటరీ సంస్థల మరియు ప్రభుత్వ యాజమాన్యసంస్థల సిబ్బంది.

దరఖాస్తులు ఆయా డిపార్టుమెంటులద్వారా పంపవలెను.

ఫీజు: సం.నికి నామమాత్రంఫీజుక్రింద రు. 20 చెల్లించాలి. ఈసొమ్మును సెంట్రల్ హిందీ డైరెక్టొరేట్‌వారికి రామకృష్ణాపురం, న్యూఢిల్లీ పోస్టాఫీసులో చెల్లింపబడునట్లు క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లరూపంలో చెల్లించవలెను.

ఫీజు మరియు దరఖాస్తు ఫారములుచేరవలసిన ఆఖరుతేది: 31—12—1978!

ప్రవేశపు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌ను కొరకు 24 సెం. మీ × 11 సెం.మీ. సైజుగల్గి 25 పైసల స్టాంపులుంటించబడిన స్వంతచిరునామాగల కవరును జతపరుస్తూ దరఖాస్తు ఈ క్రింది చిరునామాకు పంపిపొందవచ్చును.

అసిస్టెంట్ డైరక్టర్,
కరస్పాండెన్స్ కోర్సెస్ డిపార్టుమెంట్,
సెంట్రల్ హిందీ డైరెక్టొరేట్,
(విద్య మరియు సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ),
వెస్ట్ బ్లాక్—VII, రామకృష్ణాపురం,
న్యూఢిల్లీ— 110022.

davp 511 (85)/78

తాండూరులో నేత్ర చికిత్స శిబిరానికి రిబ్బనివేస గవర్నరు శ్రీ అబ్రహాం ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. డా. శివారెడ్డిని కూడా ఇందులో మూడవచ్చు.

జనతా పార్టీలో అంతఃకలహాలు ఓటమికి కారణం: ఫెర్నాండెజ్

న్యూఢిల్లీ, నవంబరు 9:

జనతాపార్టీలోని వారు ఎప్పుడూ తగువులాడుకుంటున్నారనే భావం ప్రజలకు కలగడం చిక్‌మగళూరులో జనతా వోడిపోవడానికి కల కారణాలలో ఒకటని జనతాపార్టీ ఎన్నికల ప్రచార నిర్వాహకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ తెల్పారు.

ఈ నెలలో ఉజ్జయినిలో జనతా జాతీయ కార్యవర్గం సమావేశం కానున్నది. ఆ సమావేశంలో తాను చిక్‌మగళూరు ఉపఎన్నికపై ప్రత్యేక నివేదికను సమర్పించగలనని ఆశిస్తున్నట్లు శ్రీ ఫెర్నాండెస్ చెప్పారు.

ఆయన పత్రికా గోష్ఠిలో శ్రీమతి ఇందిరాగాంధి విజయంపై వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ (ఐ) తన స్థానాన్ని నిలబెట్టుకోగలిగిందని, కాని మాపర్ స్టార్ (ఆయన శ్రీమతి గాంధికి పెట్టిన పేరు) వద్దనిమిది రోజులు ఏకబిగి ఎన్నికల ప్రచారం సాగించి నప్పటికీ మెజారిటీ తగ్గిపోయిందని అన్నారు.

శ్రీమతి గాంధి సమ్మోహనశక్తి పని చేసిందని తాను అనుకోవడంలేదని తెల్పారు.

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ ప్రముఖ భూమికను నిర్వహించారని, శ్రీమతి గాంధి స్వయంగా హాజరుకాకపోయినా ఆయన ఆమె విగ్రహాన్ని ప్రదర్శించి ఉండే వారని అన్నారు.

చిక్‌మగళూరు ఎన్నిక ఫలితం వల్ల ఏ రాజకీయ పార్టీకి ప్రమాదం లేదని ఆయన తెల్పారు. శ్రీమతి గాంధి పార్లమెంటులో ప్రతిపక్ష నాయకురాలైనా అది మామూలుగా వచ్చే పరిణామం తప్ప అంతకుమించి ఏమీ కాదని తెల్పారు. పార్లమెంటులో ఎలా వ్యవహరించాలో కొన్ని నిర్బంధాలు ఉన్నాయని, అందువల్ల మాజీ ప్రధానిని అనేక విషయాలకు జవాబు చెప్పుకోవలసిన స్థానంలో ఉంచడం జరుగుతుందని తెల్పారు.

చిక్‌మగళూరు ప్రజలకు ఇందిర కృతజ్ఞతలు

న్యూఢిల్లీ, నవంబరు 9:

కాంగ్రెసు (ఐ) కార్యక్రమం, విధానాల పట్ల అపారమైన మద్దతును ప్రకటించిన చిక్‌మగళూరు నియోజకవర్గపు ప్రజలకు కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

ఇది నిజంగా ప్రజల విజయమని ఆమె ఒక ప్రకటనలో చెప్పారు.

కర్నాటక ప్రజలు ఎల్లప్పుడూ తమ పట్ల అభిమానాన్ని ప్రదర్శించారని, ఇప్పుడు మా సంబంధాలు మరింత సన్నిహితంగా వచ్చాయని, వారి కొరకు గట్టి కృషి చేయగలమని ఆమె పేర్కొన్నారు.

వారు తన మీద ఉంచిన బాధ్యతలను నెరవేర్చటానికి శాయశక్తులా కృషి చేయగలనని శ్రీమతి గాంధి హామీ ఇచ్చారు.

తమ విజయానికి రాత్రింబవళ్ళు, కృషి చేసిన అసంఖ్యాకులైన కాంగ్రెసు వారికి, మహిళలకు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవ అర్స్‌కు కూడా శ్రీమతి గాంధి కృతజ్ఞతలు చెల్లించారు.

వెంకటేశం

చిక్‌మగళూరు ఉప ఎన్నికలో నియంతృత్వం కాకుండా, ప్రజాస్వామ్యం గెలిచిందని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ (ఐ) కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం వ్యాఖ్యానించారు.

కర్నూలు జిల్లాలో కె. సి. కాల్వకు 4 మాసాలు నీళ్లు

కర్నూలు, నవంబరు 9:

కర్నూలు జిల్లా ప్రాంతాలలో డిశంబరు 1 నుంచి మార్చి 31 వరకు కర్నూలు—కడప కాల్వ నీరు సరఫరా చేయబడుతుందని ఖరారు చేయబడిన రబీ వంటల కార్యక్రమాన్ని బట్టి తెలుస్తున్నది.

చెరకు వంటకు 13,930 ఎకరాలు, వరికి 6,620 ఎకరాలు, నీటివసతి కల మెట్ట వంటలకు 87 వేల ఎకరాలు కేటాయింపబడ్డాయి.

అనుమతి లేకుండా అయకట్టులో సేద్యం చేసినా, మెట్ట వంటలకు లోకర్జెజు చేయబడిన ప్రాంతాలలో మాగాణి వంటలు వేసినా కటినంగా శిక్షింపబడతారని అధికారులు హెచ్చరించారు.

తుంగభద్ర దిగువ కాల్వ అయకట్టు ప్రాంతంలో నవంబరు 1వ తేదీ నుండి రబీ వంటలకు నీరు విడుదల చేయబడింది. నీరు 1979 మార్చి వరకు సప్లయ్ చేయబడుతుంది.

ధర్మకాటా సొమ్ము పై ఆదాయం పన్ను లేదు: సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, నవంబరు 9

కొనుగోలుదార్లనుంచి "ధర్మకాటా" క్రింద కంపనీలు వసూలుచేసే సొమ్ము మీద ఆదాయం పన్ను చెల్లించనక్కర్లేదని సుప్రీంకోర్టు ఇన్వార తీర్పు ఇచ్చింది. ధర్మకాటాల కోసం కొనుగోలుదార్లు స్వచ్ఛందంగా చెల్లించినదే ఆ సొమ్మని పేర్కొన్నది,

అది ధరలోకాని, వర్చార్జీలో కాని భాగం కాదని, అలాంటి మొత్తాలు అసెసీ లాభాలోకి రావని కోర్టు వివరించింది కూడా.

గామ పాలనలో మార్పులు చేయాలని ప్రభుత్వాలోచన

నెల్లూరు, నవంబర్ 9

గ్రామపాలనను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తోందని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి మొన్న ఇక్కడ అన్నారు. షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల యువజనులకు గ్రామాధికారులు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ సంగతి తెలియ చేశారు.

ప్రస్తుత గ్రామపాలన విధానం సంక్షేమ రాజ్యములో తప్పదన్నారు. ప్రభుత్వ విధానాలు అమలు కార్యక్రమాలకు గ్రామాధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బలహీన వర్గాలకు చెందిన వారిని గ్రామాధికారులుగా ప్రభుత్వం నియమిస్తోందని, ఆరు లయిన గ్రామాధికారులను రెవిన్యూ శాఖలో ఎల్ డి.సి.లుగా ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు.

లారీ ఢీకొని బాలుని మృతి

హైదరాబాదు, నవంబరు 9:

విజయవాడ రహదారిపై మలక్‌పేట రైల్వేస్టేషన్ వద్దనంలో నిన్న సాయంత్రం ఒక లారీ ఢీకొనగా రెండు సంవత్సరాల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

ఈ సంఘటనను చూసిన ప్రజలు ఆగ్రహావేశులై రాళ్ళతో లారీ అద్దాలను నగల గొట్టడమే గాక లారీ డ్రైవరును కొట్టారనీ, అతన్ని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స చేయించి, నిర్బంధంలోకి తీసుకొన్నామని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

నింబోలి అడ్డ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమ్మద్ ముకరం ఆలీ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ నాదక్ సింగ్ సహాయంతో కేసును పరిశీలిస్తున్నారు.

విద్యా విషయము

కిండర్‌గార్టెన్లలో టీచర్లుగా పని చేయ దలచిన నిరుద్యోగులు అభ్యర్థులు ఎం.ఏ. [తెలుగు, ఇంగ్లీషు] బి.కాం. కోర్సులకు గ్యారంటీ పోస్టల్ కోచింగు. రు 3 పంపితే వివరములు పంపబడును

శ్రీ మహాలక్ష్మి ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్, 18—2—47, కొత్తగుంటరోడ్, తిరుపతి.

ప్రకటన

మా విజయవాడ బ్రాంచి మేనేజరుగా పని చేసిన శ్రీ ఎన్. పి. ఆర్. విఠల్ తేది 3—11—78 నుండి సర్వీసులో లేరని తెలియపర్చడమైనది.

డైరెక్టర్.
ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ లిమిటెడ్,
సికిందరాబాద్.

ఆంధ్ర సచిత్రవారపత్రిక చదవండి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ

డిప్యూటీ డైరెక్టర్ వారికార్యాలయము,
విదేశ పశువుల క్షేత్రము,
ప్రభుత్వ పశువుల ఫారం,
బనవాసి, కర్నూలు జిల్లా.
టెండరునోటీసు నెం. 4121/సి/78.
తేదీ:26—10—78.

టెండరు నోటీసు

ప్రభుత్వ పశువుల ఫారము ఆవరణములో యున్న విదేశ పశువుల ఫారమునకు 40హెచ్.పి ఎలక్ట్రిక్ మోటారు యీ ఫారము ఆవరణములోపలికి సరఫరా చేయుటకు తేది 30.11.78 సాయంకాలము 3 గంటలలోపల సీలువేసిన టెండర్లు కోరడమైనది.

షరా: కావలసిన ఇతర సమాచారములు షెడ్యూలులతోసహా టెండరు ఫారంల కొరకు రు. 5.20 పైసలు స్వయముగాగాని మనియార్డరుద్వారా గాని చెల్లించి, డిప్యూటీ డైరెక్టరు, విదేశ పశువుల ఫారం, ప్రభుత్వ పశువులఫారం (పి. ఒ.) (వయా) ఎమ్మిగనూరు, కర్నూలుజిల్లాగారినుండి పొందవచ్చును.

టెండరు ఫారములు, ఒకరివి, ఇంకొకరికి బదలీచేయుటకు వీలువడదు.

డిప్యూటీ డైరెక్టరు,
విదేశ పశువుల ఫారం, బనవాసి.
DIPR No. 966/Advt/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ & మ్యూజియమ్స్‌వారి కార్యాలయం,
ఏ పి, హైదరాబాదు.
Rc. నెం. E 2/7694/78
తేదీ: 26—10—78

నోటిఫికేషన్

పురాతన వస్తువులను కొనుగోలుచేయుటకు ఏర్పాటయిన సబ్—కమిటీ ఆర్కియాలజీ మంత్రిగారి అధ్యక్షతన తేదీ 27, నవంబరు 1978 నాడు డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ & మ్యూజియమ్స్‌వారి కార్యాలయము, గన్‌పౌండ్రీ, హైదరాబాదునందు ఆర్కియాలజికల్ పురాతన వస్తువులు, మరియు చారిత్రాత్మక ప్రాధాన్యముగల వస్తువులు ఎన్నికచేయుటకు సమావేశమగుదురు పురాతన వస్తువులు సేకరించిన డీలర్లు అమ్మదలచిన తమ పురాతన వస్తువులు వర్గీకరాలయొక్క జాబితాను నాలుగు నకళ్ళయందు వస్తువుల వివరాలు మరియు ఒక్కొక్క వస్తువుయొక్క ఖరీదును తెలుపుచు పైన తెలిసిన సంఘముముందు తేదీ: 27—11—1978 నాడు పరిశీలన నిమిత్తం దాఖలు పర్చవలెను పురాతన వస్తువుల యొక్క విలువ యొక్క జాబితాలులేకుండా తీసికొని వచ్చిన డీలర్లయొక్క వస్తువులు ఎట్టి పరిస్థితియందును పరిశీలింపబడవు.

గమనిక:— యీ సంఘము పురాతన వస్తువులు ఎన్నిక చేసినపుడు డీలర్లు వెంటనే వాటికి చెందిన బిల్లులను ట్రిప్లికేటులో నిర్ణయించిన సొమ్మునకు అడ్వాన్సు స్టాంపు రిసీప్టుతోపాటు దాఖలు పర్చిన వెంటనే ఒక కంటింజంట్ బిల్లు తయారుచేసి యీ ఆఫీసుచే ఎండార్సు చేయబడి, చెల్లింపునకు పే అండ్ అకౌంట్స్ ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారికి పంపబడును.

డైరెక్టర్
DIPR No. 965/Advt/78

ఏజంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులకు వారి స్వంత బాధ్యతపై చిక్కిరుంచుకొనుటకు ధరావతు కట్టగల స్థానిక ఏజంట్లు కావలెను.

వూరు	జిల్లా
బి.కొండ	నిజామాబాదు
వావిలాల	కరీంనగరు
నెమకల్	కర్నూలు
బిబినేపల్లి	మహబూబ్‌నగరు

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

అపూర్వమైన పోటీ

పద్దు! మీకు అనుమానం పొందండి! పెద్ద బహుమానం

నేడే రు. 3/— వంపండి.
మంచి పుస్తకం పొందండి, వివరాలు చూడండి. ఆలోచనకు వదును పెట్టండి.
రు. 1000/— బహుమతి గెలవండి.
ఆలసించకండి.
డిశంబరు 1 ఆఖరు తేది.

సి. వి. ఎన్. ధన్, కార్యదర్శి,
కల్చరల్ ఫోరమ్ ఆఫ్ గుంటూరు,
(బాడిపేట, గుంటూరు—2.
suvarna

విశాఖపట్నం పోర్టుట్రస్టు

ఇంజినీరింగ్ శాఖ

టెండరు నోటీసు

"షెల్‌బైపై గోడవున్ జంక్షన్ నుండి ఆర్—2 ఏరియాలోని వలువువరకు రోడ్‌ను రీసర్ఫేసింగ్ చేయుటకు" అనుభవం గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లను కోరుతున్నారు

(1) అంచనావిలువ రు.64485—00
(2) ధరావతుమొత్తము: రు.1612—00
(3) టెండర్లు తెరచుతేది, సమయము: 24.11.78 సు.2 00గం. తర్వాత
(4) టెండరుపేపర్లకు అభ్యర్థనలు చేరవలసిన ఆఖరుతేది : 18—11—78
(5) టెండరు పేపర్లు జారీచేయుటకు ఆఖరు తేది : 21—11—78

అర్హత: పోర్టుట్రస్టులో 1వ తరగతి కంట్రాక్టర్లుగా సమాదైన నిర్మాణపనులలో అనుభవము గలవారు

(7) టెండరుపేపర్ల ఖరీదు : రు 50—00
(8) " పోస్టుద్వారా 50.00 + 10.00
(9) " చెల్లించవలసినది : F.A. & C.A.O, VPT (Allocation 385)

ఒరిజినల్ క్యాష్ రసీదును టెండర్ ఫారముల సరఫరా కొరకు దాఖలు చేయాలి.

టెండరు పేపర్లు చీఫ్ ఇంజినీర్ వారి నిర్ణయాన్ని బట్టి జారీచేయబడును :

చీఫ్ ఇంజినీర్.

ఆంధ్రా యూనివర్సిటి

ప్రకటన

1978 మార్చిలో నిర్వహించిన మెట్రిక్యులేషన్ మరియు పి.యు.సి పరీక్షల మార్కులైన అభ్యర్థులనుండి పాస్ సర్టిఫికేట్లకొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేది 18 నవంబరు 1978. దరఖాస్తులతో సక్రమమైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును మరియు రు. 7.50 లకు చెలానును [ఇందులో పోస్టల్ చార్జీలు కూడా కలుపబడినవి] జతపర్చి పంపవలెను. పై తెలిసిన తేదీకి తర్వాత అందిన దరఖాస్తులతో రు. 12—50 [ఇందులో పోస్టల్ చార్జీలు కలుపబడినవి] లకు చెలానును జతపర్చవలెను. 15 డిసెంబరు 1979 కి తర్వాత సర్టిఫికేట్లను అభ్యర్థులకు సరాసరి రిజిస్టర్డు పోస్టులో పంపబడును. ముందుగా ఎప్పటిపత్రప్రత్యుత్తరములు అనుమతించరు.

(లై అర్హరు)
సి. హెచ్. శ్రీరామమూర్తి,
యూనివర్సిటిఅధికారి, కంట్రోలర్ ఆఫ్ వాల్యేషన్,
తేది, 26.10.78. ఎగ్జామినేషన్స్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

మంగళగిరి

టెండరు నోటీసు

మంగళగిరి రైల్వేస్టేషను నుంచి, ఆంధ్రప్రదేశ్ స్టేటు వేరుహౌసింగ్ కార్పొరేషను మంగళగిరిలోని గోడౌన్స్‌కి, వివిధ కంపెనీల ఎరువులు. ఎగుమతి, దిగుమతి మరియు రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలెను. టెండరు ఫారమునకు రు. 10 (వాపసు యివ్వబడనిది) ఈ క్రింది సంతకము చేసిన వారినుండి తే. 9 గం.ల నుంచి పనిచేయు త్రము 5—30 గం.కు ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును. టెండర్లు నవంబరు 27వ తారీఖు సాయంత్రము 3 గం. వరకు టెండరు ఫారమునకు రు. 500 ఇ. ఎం. డి.తో స్వీకరించబడి తిరిగి అదేరోజు 3—30 గం.లకు వారి ఆఫీసు నందు వారిచే అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

కాంట్రాక్టు పదనికాలము మరియు విధి, మించుటకు, మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరు హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదు వారికి అధికారము గలదు.

వి. శేషిరెడ్డి BA.,
వేర్‌హౌసింగ్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్,
మంగళగిరి, 7—11—1978.

APPSC Advt. No. 25/78

గ్రూపు I సర్వీసులు (ఎం. ఏ. స్థాయి)

ఈ క్రింది వుద్యోగములలో నియమించబడుటకు సంయుక్తంగా నిర్వహించబడే కాంపిటిటివ్ పరీక్షకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) డిప్యూటీ కలెక్టరులు — 3
(2) అసిస్టెంటు ఎక్సైజు సూపరింటెండెంట్స్ — 5
(3) డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ — 15
(4) డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కేటగిరి —II — 8
(5) డిస్ట్రిక్టు సోషల్‌వెల్ఫేర్ ఆఫీసర్లు — 3
(6) మున్సిపల్ కమిషనర్లు గ్రేడు—II — 10 (రెండు పోస్టులు మార్కెట్‌కు ఎనిమిది స్థానిక సంస్థల వుద్యోగులకు కేటాయించబడినవి)

అర్హతలు : బాచిలర్స్ డిగ్రీ ఒకటి.

వయోపరిమితి : 1—7—1978 నాటికి.
వ.నెం. 1 మరియు 3 & 5 మంది 6 లకు కనిష్ఠము 18 సంవత్సరములు,
వ.నెం. 4 కు కనీసం 21 సంవత్సరములు
గరిష్ఠ వయస్సు : 33 సంవత్సరములు

డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్: వార్డర్డ్ అకవుంటెన్సీ కలిగియున్నవారికి లేదా ఎం.కామ్. లేదా ఎం. బి. ఏ., డిగ్రీవుండి సహకార శాఖలో రెగులర్ సర్వీసులో పని చేస్తున్నవారికి — 39 సంవత్సరములు, మరియు ఒక రాష్ట్ర సహకార బ్యాంకులో, కేంద్ర సహకార భూమితనఖా బ్యాంకులో లేక రాష్ట్ర చేనేత వీవర్స్ సహకారసంఘాలలో లేక రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్‌లో లేక కేంద్రబ్యాంకులో, సహకార హోల్‌సేల్ స్టోర్స్‌లో లేదా మార్కెటింగ్ ఫెడరేషన్‌లలో మేనేజరు, సెక్రటరి లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా 2 సంవత్సరముల అనుభవం గలవారికి — 35 సంవత్సరములు.

మున్సిపల్ కమిషనర్స్ గ్రేడు II

స్థానిక సంస్థలలో వుద్యోగులై వుంటూ డైరెక్టు రిక్రూట్‌మెంటుకు అర్హతగల వారికి 50 సంవత్సరములు

జీతంస్కేలు : వ. నెం. 1 మరియు 4 రు. 750—1300
వ. నెం. 3 ..... రు. 700—1200
వ. నెం. 2, 5 మరియు 6 రు. 600—1100

ఒకటే లేక అంతకు హెచ్చు పోస్టులకు కూడ ఒక దరఖాస్తు ఫారమునే వుపయోగించవలెను.

ముగింపు తేది : 30—11—78

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము కోసం సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి అర్జి పంపుకొనవలెను. సదరు అర్జీతో అసిస్టెంటు సెక్రటరి ఏ పి పబ్లిక్ సర్వీసుకమీషన్, హైదరాబాద్ వారిపేర్న, 9—11—1978వ అటుతర్వాత తీసుకొన్నటువంటి రు 2—50లు విలువగల క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును జతపర్చవలెను కమిషన్ ఆఫీసు కవుంటరులో 1 రూపాయి నగదుగా చెల్లించి కూడా ఫారములు పొందవచ్చును కాని, కమిషన్ కార్యాలయ కవుంటరులో పోస్టల్ ఆర్డర్లు స్వీకరించరు.



గంటల పంచాంగం

1978 నవంబరు 9

శ్రీ శార్వరి నామ సం. కార్తిక శుద్ధ నవమి ఉ. 6—59, ఏప్యా దశమి తె. 5—22, శతభిషం రా. 11—00 వర్జ్యం ఉ. 6—53 ల 8—25 తు 1978 నవంబరు 10 శుక్రవారం శుద్ధ ఏకాదశి తె. 4—0, పూ. భా. రా.10—14, శేష వర్జ్యం 6—[illegible]

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1988 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియమగు తన మనంబునెఱిగి డి
కొరులకు నవి పేయుకునికి
సరయుణమా! పరమ ధర్మపథమగు శ్రీకృష్ణ
(మహాభారతము)

శ్రీకారయుక్త సం. కార్తిక శుద్ధ నవమి

బొంబాయిలో జనతా గెలుపు

చిక్కమగళూరు ఎన్నిక ప్రభావం బొంబాయి మునిసిపల్ ఎన్నికలమీద కనిపించటంలేదనే అనాలి. 1977 ఎన్నికలలో బాగా గెలిచిన జనతా ఐక్యసంఘటన ఈ ఎన్నికలలో మెజారిటీని తెచ్చుకోగలిగింది. జనతా తరువాత కాంగ్రెస్ (ఐ), శివసేనలు కొన్ని విజయాలు సాధించ గలిగాయి. కాంగ్రెసు పరిస్థితి చెప్పుకో తగినట్లుగా లేదు. ముస్లింలీగ్, భారత కమ్యూనిస్టు పార్టీలు కూడా గెలుపులు తెచ్చుకొనలేక పోయాయి. బొంబాయి ఒకప్పుడు కాంగ్రెసు స్థావరాలలో ఒకటిగా ఉండేది. ఒకనాటి కాంగ్రెసు స్థానం ఇప్పుడు కొంతవరకు జనతాకి వచ్చిఉండవచ్చు. శివసేన కుటుంబ, భాషలమీద ఆధారపడే సిద్ధాంతాలని ప్రచారంచేసి వయికి రాగలిగింది. తమిళనాడులో ద్రవ.ము.క. సంపాదించకొనగలిగిన పేరు ని సంపాదించుకునే నాయకత్వం లేకనే ఈసంస్థ వెనుకపడినదని అనుకోవాలి. ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో శ్రీమతి గాంధి పార్టి సాధించిన విజయాలు మహారాష్ట్రలో కాంగ్రెసు సాధించ లేకపోయింది. తమిళనాడులో కామరాజనాడార్ పెంపొందించిన కాంగ్రెసు వంటిది మహారాష్ట్రలో ఒకటిగా నిలువలేక పోయిందని అనుకోవాలి. 1969 లో కాంగ్రెసు చీలినప్పుడు తమిళనాడులో తప్పక్కిన రెండు పెద్ద రాష్ట్రాల లోనూ శ్రీమతి గాంధి వర్గానికే ప్రజల అభిమానం లభించింది ఆ పరిస్థితి ఇంకా కొనసాగుతోంది. తమిళనాడులో కాంగ్రెసు రాజకీయాలు ఇంచుమించు అప్రస్తుతమై పోయాయి కేరళలో కూడా చీలికలు, పార్టీలు మితిమీరి పోయాయని అనవచ్చు మహారాష్ట్రలో శ్రీమతిగాంధి వర్గం వారు ఆమె అవసరాలని బట్టి వివిధ రాజకీయ పక్షాలతో స్నేహాలు చేసుకోవచ్చు. బొంబాయి నగరంలో మరికొన్ని పాంతాలలో జనతా బలంగా ఉంటే తక్కిన చోటులలో కాంగ్రెసు వర్గాలు పలుకుబడి కలిగిఉన్నాయి. క్రమంగా శ్రీ వసాన్ కాంగ్రెసు తనబలాన్ని కోలుపోవచ్చు. శివసేన వంటి ప్రాంతీయ పార్టీలు ఇంకా కొన్ని ఉద్భవిస్తాయేమో చూడాలి. తమిళనాడులో ద్రావిడ కళగాలే బాగా చీలిపోయాయి. మహారాష్ట్రలో చీలిపోవటానికి ప్రాంతీయ రాజకీయ పక్షాలు అంతబాగా అభివృద్ధి కాలేదు. భవిష్యత్తులో ఈ పరిస్థితి మారవచ్చు.

జనతా అభ్యర్థి ఓటమిపై చిక్కమగళూరు ప్రజల అభిప్రాయం

బెంగుళూరు, నవంబరు 9:

జనతాలో అంతః కలహాలు లేకుండావుంటే చిక్కమగళూరు ఉపఎన్నికలో జనతా అభ్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్ గెలిచి వుండేవారని మధ్యతరగతి ప్రజలు అభిప్రాయ పడ్డారు.

కొందరితో జరిపిన గోష్ఠిలో క్రింది అభిప్రాయాలు వెలువడ్డాయి "జనతా పార్టి నాయకులు ప్రజాసమస్యల పరిష్కారం పట్ల అసక్తి చూపలేదు. వారిలో వారే కలహించుకోవడంలో సామాన్య ప్రజల దృష్టిలో జనతా పార్టి ప్రతిష్ఠ తగ్గిపోయింది. శ్రీమతి గాంధికి గల ఆకర్షణశక్తి, 20 అంశాల కార్యక్రమం, సూపర్సంస్కరణలు ఆమె గెలవడానికి దోహదం చేశాయి గాయత్రి వృతి, నందన ప్రచారము ధ్యాయుడు అన్నారు.

హోటల్లపై ఎట్టి ప్రభావాన్ని చూపలేదు.

చాలామంది ఎమర్జెన్సీని వ్యతిరేకించినప్పటికి ప్రజలు తమ సామాన్యప్రజలు యిబ్బందిపడ్డారనే వున్నారు. ఎమర్జెన్సీ అత్యాచారాలకు శ్రీమతి గాంధిని అరెస్టు చేసి వుంటే దేశము యిప్పుడు మరోవిధంగా వుండేది. కాంగ్రెసు పార్టీ 20 అంశాల కార్యక్రమాన్ని బాగా అమలు జరిపివుంటే, కుటుంబనియంత్రణ విషయంలో బలవంతంచేయడానికి దిగకుండా వుంటే ఉత్తరాదిన కూడా కాంగ్రెసు గెలిచివుండేదని, శ్రీమతి గాంధి ప్రచారానికి కొన సాగివుండేవారని పయో వృద్ధుడైన ఒక ఉపాధ్యాయుడు అన్నారు.

ఇందిర విజయం బలహీన వర్గాలకు ఆశాజ్యోతి: మాజీమంత్రి శ్రీ మండలి

హైదరాబాదు, నవంబరు 9: సామాజిక సమాజం స్థాపనకు, సామాన్యుల సంక్షేమ సాధనకు కాంగ్రెస్ వాదులందరూ తమ వ్యక్తిగత విభేదాలను విడనాడి, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని పటిష్టం చేయవలసిందని రాష్ట్ర విద్యాశాఖ మాజీమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

చిక్మగళూరులో శ్రీమతి గాంధి సాధించిన విజయం బలహీనవర్గాలకు ఆశాజ్యోతి అని అభివర్ణించారు.

హయగ్రీవాచారి

ప్రజల వందరిని ఎల్లకాలం భ్రమలో పెట్టలేరని రుజువయిందనీ, వ్యక్తిగత నిందలకు దిగే విధానాన్ని అనుసరించే వారికి ఈ ఎన్నిక గుణపాఠం అనీ రాష్ట్ర సాంఘిక విద్యాశాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి పేర్కొన్నారు. దేశం పోగొట్టు కున్న ప్రశ్యాతిని తిరిగి సంపాదించు కొనడానికి ఇది శుభ సూచన అన్నారు.

పద్మనాభరాజు

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు వ్యాఖ్యానిస్తూ, శ్రీమతిగాంధి విజయం దేశంలోని బలహీన వర్గాల విజయమన్నారు.

కోనేరు రంగారావు

గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ కోనేరు రంగారావు వ్యాఖ్యానికీ, అవ్యాఖ్యానికీ, జరిగిన పోరాటమన్నారు. ఏది, విజయాలు ఒక్క ఎంతమాత్రం గొప్పవంటున్నా ప్రజల

నైతిక విలువలేని రాజకీయాలు

గాంధిజీ రాజకీయములలో అధ్యాత్మికనైతికవిలువలను, క్రమశిక్షణను, ప్రాధాన్య మిచ్చి అనుష్ఠించ చేశారు. ఆనాడు కాంగ్రెసు నాయకులు నైతిక విలువలను క్రమశిక్షణను, పాటించుట వల్లనే దేశ విదేశాలలో ప్రతిష్ఠ నార్జించుకున్నారు ప్రజలు కాంగ్రెసును బలపరిచారు.

1937 లో రాష్ట్రము లందు కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడినప్పుడు —ఒక సమస్య మీద మంత్రి వర్గాలు రాజీనామా చేయాలని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించిన, కొద్ది గంటలలోనే మంత్రి వర్గాలు రాజీనామా లిచ్చినవి. రాజీనామా యివ్వగానే బ్రిటిష్ ప్రభుత్వంకాంగ్రెసు వారుల నైతిక క్రమశిక్షణలకు భీతిల్లినది.

గాంధిజీ తమ నిత్యనైమిత్తికములలో కూడా క్రమశిక్షణను నైతిక విలువలను పాటించడమే గాక, తమ ఆశ్రమంలో వుండేవారిచేత అనుష్ఠించ చేయించారు.

నిత్య ప్రార్థన నా జీవిత పరమావధి అన్నారాయన. ఈనాడు దైవ ప్రార్థనలు వినబడడంలేదు.

ఆనాడు కాంగ్రెస్ క్రమశిక్షణ వ్యవహారాల్లో అవసరం పట్ల కటినంగా వ్యవహరించేది. కాంగ్రెసు ఆజ్ఞలను కాంగ్రెసు వారులు మనసావాచా కర్మణా ఆచరించే వారు. క్రమశిక్షణ అంటే భయం వుండేది. ఆ రోజుల్లో ప్రముఖులైన కె.ఎస్. నారిమన్, యం. బి. ఖరేల మీద కాంగ్రెసు క్రమశిక్షణ తీసుకున్నది. దానికి ఆందోళనలు వద్దు

ఆర్యా! 4—10—78 తేదీ బుధవారం ఆంధ్ర దినపత్రికలో శ్రీ వేంకటరదాచార్యులుగారు 17—10—78 తేదీనుండి వచ్చు చాతుర్మహాకూటమిగురించి వ్రాసిన విషయం చదివిన చాలమందికి ఆందోళనజనకముగా నున్నది. చాతుర్మహాకూటమి కలిగినంతమాత్రమున ఉత్పాతములు కలుగుటకు హేతువు చాలదు. అందు ఏ ఏ గ్రహములకు ఎంతెంత బలమున్నది? ఏది బలరహితమైనది మొదలగు వివరములు విమర్శించాలి. ఇందులో (1) కుజునితో తులయందు మిగిలిన గ్రహములు కలసియున్నవి. గాన అది గ్రహ యుద్ధమగును ఆ గ్రహయుద్ధములో ఈ శుక్రుడు మాత్రమే విజేత (గ్రహమండ మిగిలిన అన్న గ్రహములూ పరాజిత గ్రహములే అయివున్నవి. గాన యిచ్చట శుక్రునకు తప్ప మిగిలినవి బలహీనములై పోవును.

(2) రవితో కలసిన గ్రహములు అస్తంగతములగును. అందు వలన శుక్రుడు గూడా అస్తంగతుడై యున్నాడు.

(3) శనియొక్క తృతీయ దృష్టి ఈ గ్రహములపై యున్నదిగాని ఆ శని గూడ శత్రుక్షేత్రమునందుండుటచే అతనికి బలము చాలదు.

(4) పై విషయముల బట్టి చూడగా అచ్చట గ్రహములలో పూర్ణ బలముతో బక్కర్రునూ లేరు. అంతేగాక శుక్రునకు మాత్రమే కొంతబలాధిక్యత గలిగియుండి ఆ తులరాసి అతని స్వక్షేత్రమే యైయున్నది. ఏ గ్రహమూ తన ఇంటిని తాను పాడుచేసుకొనదు. గాన శ్రీ వరదాచార్యులవారు వ్రాసినంతగా గణనీయమైన ఉత్పాతములు జరుగుటకు సావకాశములేదు. గాని ఆకాశమునలో కొన్ని కొన్ని చిన్న చిన్న అల్లర్లు కొట్లాటలూ, తగాదాలూ అందులో స్త్రీల పాత్ర ముఖ్యముగా యుండుటవంటి చిన్న చిన్న విషయములు మాత్రమే సంభవించునుగాన యెవ్వరూ ఎట్టి భీతి చెంద నవసరము లేదని నా నమ్మకము.

జ్యోతిష పండిత ముక్కు రంగారావు

వంతులు భృంగవరపుకోట విశాఖజిల్లా.

వెలుగును వెలిగించే వారెవ్వరు?

ఆర్యా! 16—10—78 నాటి ఆంధ్ర పత్రికలో క్రోవుడి లింగరాజుగారి "ఇది ప్రజాస్వామిక"? నన్న వ్యాసమును చదివాము. అందులో క్రొత్తగా ఏ విశేషాలు కనబడక పోవడం, వ్యాస కర్త యొక్క లోపాన్ని మాత్రం చూపిస్తూందని తెలియజేయుటకు ఎంతో విచారిస్తున్నాము. దళితులకు కులం ద్వారా రిజర్వేషన్‌లను ఎందుకు కలిగిస్తున్నారు? అన్న ప్రశ్న ప్రతి దళితేతర తుర ప్రజలలో ప్రబలిస్తున్న చిక్కు వీడన ప్రశ్న అయిన ఆ ప్రశ్నని వేస్తూ వేదనపడుతున్నారేగాని సరయిన సమాధానం ఇవ్వలేక తికమకలాడుతున్నారు. అయిన అలా దళితులకు రిజర్వేషనలు ఎందుకు? అనే బదులు ఈ దేశంలో దళిత లెందుకు? నని అంటే ఎంతో సంతోషించేవాళ్లము ముఖ్యంగా ఆ వ్యాసంలో బాబా సాహెబు గారి సూక్తి ఒకదాన్ని ప్రస్తావించారు. ఆ సూక్తి ప్రభావం ఎవరిపై పరిణమిస్తూందో వూహించుకుని వుంటే తాను ఆ విధంగ వివరించేవారు కాదు. అయిన ఆ సూక్తిని వెల్లడించినందుకు అభినందిస్తున్నాము.

1950 జనవరి 26 వ తేదిన మనదేశంలో నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఆ రాజ్యాంగంలో రిజర్వేషనలు చట్టరీత్యా ఆమోదించబడింది. కాని ఆ పుణ్యవంతుడు అంటే డాక్టరు అంబేడ్కర్, మరణించింది. (శోకించుతూ) 1956 డిసెంబర్ 6 తేది. అంటే 6 సంవత్సరాలు వ్యవధి. కాని లింగరాజు తన ఉదాహరణ నిమిత్తంలో డాక్టరు అంబేడ్కర్ ఆకరి దశలో 15 సంవత్సరాలుపాటు రిజర్వేషనులలో అభివృద్ధి సాధించలేదు. ఇక ముందు కూడ సాధించలేము కనుక రిజర్వేషనలు వదలి ఉమ్మడిగా కలిసి అభివృద్ధి సాధిస్తాము, అని అన్నారని అన్నారు. నిజమే కానిఆ సూక్తి సలితలు మరిచి సాయోగన్నది మాత్రమే తెలుసుకున్నారు లింగరాజు. అలా ఎందుకు ప్రస్తావించారో. లింగరాజుగారు గ్రహించలేక పొయ్యారు. రిజర్వేషనలు వున్న దళిత జాతుల అభివృద్ధికి అవరోధములు ఎదురవుతున్నాయి. మన దళితులు జానిన బందాలనుండి విమోచనంకోసం ఈ సమాజానికి సిలాము కొట్టుకుండ సాటిలేని సాహసానికి దిగాలి, దేవతలకు నేతళ, గ్రౌరెయ బలిష్టిరుగాని పులి సింహములు కాదు. కనుక దళితులారామీరు మేక గొర్రెలు కాకండి. పులిసింహాలంటి మానవత్వరహితమైన, తట్టు వ్యతిరేక శక్తులు ఇప్పుడు కొంతవరకు జనతాకి వచ్చిఉండవచ్చు. శివసేన కుటుంబ, భాషలమీద ఆధారపడే సిద్ధాంతాలని ప్రచారంచేసి వయికి రాగలిగింది. తమిళనాడులో ద్రవ.ము.క. సంపాదించకొనగలిగిన పేరు ని సంపాదించుకునే నాయకత్వం లేకనే ఈసంస్థ వెనుకపడినదని అనుకోవాలి. ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో శ్రీమతి గాంధి పార్టి సాధించిన విజయాలు మహారాష్ట్రలో కాంగ్రెసు సాధించ లేకపోయింది. తమిళనాడులో కామరాజనాడార్ పెంపొందించిన కాంగ్రెసు వంటిది మహారాష్ట్రలో ఒకటిగా నిలువలేక పోయిందని అనుకోవాలి. 1969 లో కాంగ్రెసు చీలినప్పుడు తమిళనాడులో తప్పక్కిన రెండు పెద్ద రాష్ట్రాల లోనూ శ్రీమతి గాంధి వర్గానికే ప్రజల అభిమానం లభించింది ఆ పరిస్థితి ఇంకా కొనసాగుతోంది. తమిళనాడులో కాంగ్రెసు రాజకీయాలు ఇంచుమించు అప్రస్తుతమై పోయాయి కేరళలో కూడా చీలికలు, పార్టీలు మితిమీరి పోయాయని అనవచ్చు మహారాష్ట్రలో శ్రీమతిగాంధి వర్గం వారు ఆమె అవసరాలని బట్టి వివిధ రాజకీయ పక్షాలతో స్నేహాలు చేసుకోవచ్చు. బొంబాయి నగరంలో మరికొన్ని పాంతాలలో జనతా బలంగా ఉంటే తక్కిన చోటులలో కాంగ్రెసు వర్గాలు పలుకుబడి కలిగిఉన్నాయి. క్రమంగా శ్రీ వసాన్ కాంగ్రెసు తనబలాన్ని కోలుపోవచ్చు. శివసేన వంటి ప్రాంతీయ పార్టీలు ఇంకా కొన్ని ఉద్భవిస్తాయేమో చూడాలి. తమిళనాడులో ద్రావిడ కళగాలే బాగా చీలిపోయాయి. మహారాష్ట్రలో చీలిపోవటానికి ప్రాంతీయ రాజకీయ పక్షాలు అంతబాగా అభివృద్ధి కాలేదు. భవిష్యత్తులో ఈ పరిస్థితి మారవచ్చు.

లేఖలు

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

118 వ సర్గ

స్వయం వరకథ

స్వయంవరే కిల క్షాత్ర
త్యమునేక యుక్తిసా
రాధునేతి మేనిశ్చ!
కథా శ్రుతివసుసాగరా 24
సీతా! యీ రఘు వీరునకు నువ్వు
స్వయం వరలబ వని రా చెవిని పడింది.
తాం కథాం శ్రోతు మిచ్ఛామి
విస్తరేణ చ మైథిలి!
యథాసా భూతతః కార్త్స్న్యేన
తన్మే త్వం వక్తు మర్హసి 25
మైథిలి! ఆ స్వయంవర వృత్తాంతం జరిగినది జరిగినట్లే నాకు చెప్పు. వినాలని కారకలా ఉన్నది. నీ నోటివింటే రాము తృప్తి.
ఏవ ముక్తాతు సా సీతా
తాం కథో ధర్మచారిణీం
శ్రావయితా మితి చోక్త్వైవ
కథయా మాసతాం కథాన్తు 26
అనమాయు చక్షుతూలాలము గా ఆడుకగా సీత వి వమ్మా చెప్పవి తిన స్వయంవర కథ చెప్పసాగింది.
మిథిలాపతిర్మహా ఆసీత్
నామ ధర్మవిన్
క్షేత్రధిర్మేవ్యాధిరత:
వ్యాయత క్ష్మాస్తి మేదినీకు 27
మిథిలాధిపతి జనకుడు వీరుడు, ధర్మవేత్త క్షత్రియు ధర్మ వద తిని తు. చ. తప్పక అనుసరిస్తూ వ్యాయంగా నేల నేలుతూన్నాడు

(పరేషం)

చిత్రపటం

10-11-78 శుక్రవారం

శకనం 1900 కార్తికమాసం 19

మేషం:— వ్యాపారంలో అభివృద్ధి బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

వృషభం:— అధికారుల వలన ఇరగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

మిథునం:— విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వివాద కార్యాల్లోపల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— చికాకులు తొలగుతాయి. అవసరమైన వ్యయం జరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

సింహం:— మీ ఆలోచనలు [illegible] రావలసిన డబ్బు [illegible]

కన్య— మీరు అనుకొనని ఒకట అతిగేది మంచిదట వాపత్తులు. అతిజాగరం కలిగి వ్యయం చేస్తారు.

తుల:— మిత్రులతో లాభదాయక వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. విదేశ కార్యాలు సాగుతాయి. పాల్గొంటారు.

వృశ్చికం:— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు:— అధికారుల వలన ఇతర వలసిన వ్యవహారాలు బాగుంటాయి. పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు.

మకరం:— ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

కుంభం:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. వివాద కార్యాల్లోపల్లో పాల్గొంటారు.

మీనం:— మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. వ్యతిరేకమైన వార్తలు వింటారు.

(జుహేష్.)

వార్తాకదంబం

సంద్యాల

ఆంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రులుగా మరోసారి లుప్పుటికి 15 కిలోమీటర్ల దూరములోని శ్రీ మరోసంది శ్రీ క్షేత్రములో రాయలసీమ ప్రాంతీయ సమైక్యాంధ్రులగు శ్రీ పి. రంగన్న అధ్యక్షతన జరిగింది.

మనసినిమాలు

4 హిందీ సినిమాలు కలిపి ఒక తెలుగు సినిమా

(రు.10 బహుమతిపొందిన రచన)

ఈ సంధ్య మన తెలుగు సినిమాలు చూస్తుంటే నాలుగైదు హిందీ సినిమాలు ఒకేసారి చూసినట్టుగా ఉంటోంది.

జి. వి. సుబ్రహ్మణ్యం, ఏలూరు.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ జి. పి. రావు

కేరళలో 10 వేల ఇళ్లు ధ్వంసం

(తిరువేంద్రం, నవంబరు 9

కేరళలో ఇటీవలి వరదల్లో 10వేల ఇళ్ళు పూర్తిగా ధ్వంసమయాయి. సుమారు 50వేల ఇళ్ళు కొంతవరకూ దెబ్బతిన్నాయి.

వరదల్లో మొత్తం 50మంది చనిపోయారు మరో నలుగురి జాడతెలియడం లేదు.

నిర్వాసితులైన 70 వేల కుటుంబాలకు సహాయ కేంద్రాలలో బస వసతి కల్పించబడింది. 550 గంజి కేంద్రాలు తెరిచారు.

(2వ కాలం తరువాయి)

అధ్యక్షుడు శ్రీ స్టీఫెన్స్, శాసన సభ్యులు శ్రీయుతులు నరసయ్య, మరేందర్, శిక్లాల్, జనార్దన రెడ్డి, ఎస్. బి.సీతారామయ్య, నగర కాంగ్రెస్(ఐ) సంఘం ప్రధాన కార్యదర్శులు శ్రీ పాల్‌బస్ సింగ్, శ్రీధరే వందరీనాథ్, శ్రీ బందా నరసింగరావు, తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్లయ్య, ఉపాధ్యక్షులు, శ్రీ బి. ఎం. రాజా, సి. రాజాల్ హుసేన్ అన్సారీ, ఎం. ఎ. ఖుంకార్, నల్గొండ జిల్లా బలహీన వర్గాల కాంగ్రెస్ నాయకుడు, లక్ష్మాపురం పర్వతిచ్ శ్రీ జోగుల రామలింగయ్య, రాష్ట్ర ఆల్‌షిఫ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి. వాసుదేవ్, ప్రభృతులు శ్రీమతి ఇందిరా గాంధి విజయానికి హర్షం వ్యక్తం చేశారు.



(ఈ క్రింది 'మా వూరి సమస్యలు' పంపినవా రందరికీ ఒక నెలరోజుల పాటు అంధ్రపత్రిక పంపుతాము. సాకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సామాన్య పోస్టుకార్డుల పంపిన మాత్రాన వ్రాసి పంపవలయును.)

ఆడూరి వారిపల్లెలో . .

. . మంచినీటి కొరతఉంది. బడికి భవనం లేదు

కె. వెంకటయ్య, ఆడూరి వారి పల్లె, పోబలం పోస్టు, వయా గోపారం, (కడప)

నెమిలిపురి సమస్య

మావూరి బడికి భవనం లేదు.

జి. వీరభద్రం, లక్ష్మయ్య (పి ఎం) సోదరులు, నెమిలిపురి, పాతలింగాల పోస్టు, వయా కారెపల్లి, ఇల్లెందు తాలూకా (ఖమ్మం) 507122

కృత్తివెన్ను కారత

జనాభా 4000 కాని మావూరికి కరెంటులేదు.

నడమళ్ళ సంపతరావు, కృత్తివెన్ను, మచిలీపట్నం తాలుకా, (కృష్ణా)

రాష్ట్ర విభజ ప్రాంతాల నుండి కుటుంబాలు వలస వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. లక్ష్మీ నారాయణ, సంఘసంఘటన విభాగాలు, గురుకుల పంక్తి క్షేత్రములు రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి శ్రీ బి. సి. పాత్ర, తంగా రెడ్డి, రాయలసీమ ప్రాంతీయ సమైక్యాంధ్ర సంఘం కార్యదర్శి శ్రీ బి. గోవింద రావు, కోస్తా ప్రాంతీయ సంగ కార్యదర్శి శ్రీ వెంకట రత్నం, అధ్యక్ష సంఘకార్యకర్తలు శ్రీ పానుమంతరావు ప్రతినిధులకు స్వాగతం తెలిపారు. వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ క్రిస్మిక్‌లో ప్రపంచంగా సెమ్మాలజీని ప్రవేశపెట్టాలని, 10 మంది కంటే తక్కువ సభ్యులు ఉన్న సమైక్యాంధ్ర శాఖలను ప్యాకేజీ పద్ధతిలో పరిధినుండి తొలగించాలని తీర్మానించారు.

కుటుంబ సంక్షేమ కార్యక్రమం

పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్ర వైద్యులు డా॥ఆర్. హనుమారెడ్డి జాతీయ సేవా సంఘ కార్యక్రమాధికారులు శ్రీ జి. వి. ఎస్. ప్రసాదు, కె. వి యస్ నరసయ్య, స్వచ్ఛంధ సేవకుల సహాయముతో పరిమిత కుటుంబ అవసరతను యింటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భములో సూపరిల్లా, రైల్వే స్టేషన్ ప్రదేశాలలో కరపత్రములు, సినిమా ప్రదర్శనములు, బుర్రకథలు, పిర్యాటు చేశారు. 64 ట్యూబెక్టమీ 3 వాసెక్టమీ, చికిత్సలు చేశారు. ధనుర్వాతము, టీబాను వ్యాధి నిరోధింపడానికి 574 మరిది పిల్లలకు టీకాలు సంక్షేమ ఉద్యోగులు పురపాలక సంఘ ఉద్యోగుల సహాయముతో మురికి వాడలలో ఉన్న పిల్లలకు యింజెక్షనులనిచ్చారు. (స్వ. వి.)

మహిళా మండలులకు కుట్టు మిషన్లు

ఖమ్మం జిల్లా కల్లూరు పంచాయతీ సమితిలోని 10 గ్రామాలకు చెందిన మహిళా మండలులకు, పది కుట్టు మిషనులను జిల్లా కలెక్టరు శ్రీ డి. మురళీ కృష్ణ పంచారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పంచాయితీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ యాదవరావు రంగారెడ్డి అధ్యక్ష వహించారు.

కలెక్టరు శ్రీ మురళీకృష్ణ సభ్యురాండ్ర నుద్దేశించి మాట్లాడుతూ, ఇవ్వబడిన కుట్టు మిషనులను చక్కగా వినియోగించు కొని, తమ ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా సమితిలోని మిగతా మహిళా మండలులకు కూడా కుట్టు మిషనులు అందజేయడం జరగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ డి. రాధా కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

మహబూబునగర్‌లో కబడ్డీ పోటీలు

మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ మాజీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పి. బాలయ్య జ్ఞాపకార్థమై జిల్లా కబడ్డీ పోటీలు (సీనియర్స్ మరియు జూనియర్స్) ఈనెల 17 నుండి 19 వరకు నిర్వహిస్తారు. ఈ పోటీలో పాల్గొను వారు శ్రీ అబూబాకర్ ఆఫీసర్‌కు వ్రాసి వివరాలను తెలుసుకోవచ్చు.

తుమ్మగిరిలో వయోజన విద్యాకేంద్రం

తుమ్మగిరి తాతాగరేలో "రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్" ఆధ్వర్యంలో 25 మంది వయోజనులచే "వయోజన విద్యా కేంద్రం" ప్రారంభించ బడింది. శ్రీ మంద సత్యనారాయణ ఆహ్వానితులకు స్వాగతము పలికారు. శ్రీ పబ్బా రాజేశ్వర్, శ్రీ మెర్ల నారాయన రెడ్డి ప్రసంగించారు. వయోజన విద్యాకేంద్ర ఆచార్యులు శ్రీ పిల్లల మర్రి సత్యనారాయణ వయోజనులచే అక్షరాభ్యాసము చేయించారు. శ్రీ పోతంశెట్టి రవీందర్ వందన సమర్పణ చేశారు.

సంగారెడ్డి

రాష్ట్ర పంచాయితీ రాజ్ చివరి తరగతి ఉద్యోగుల సంఘం శ్రీ సాయన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశము జరుపుకొని 78—79 సంవత్సరమునకు ఈ క్రింది వారికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొంది.

గౌరవ అధ్యక్షులు: శ్రీ సాయన్న, జిల్లా అధ్యక్షులు: శ్రీ ఆర్. నారాయన, ఉపాధ్యక్షులు: శ్రీ మహమ్మద్ యూనస్, కార్యదర్శి శ్రీ కె. వెంకటేశం, సహాయ కార్యదర్శి: శ్రీ యస్. రాములు, కోశాధికారి: శ్రీ యం. జోగయ్య, పబ్లిసిటీ సెక్రెటరీ: శ్రీ యం. గౌసుద్దీన్.



తాడిపత్రిలో డిగ్రీ కాలేజి

హైదరాబాదు, నవంబర్ 9:

అనంత పురం జిల్లా తాడి పత్రిలో వర్తమాన విద్య సంవత్సరం నుంచి డిగ్రీ కాలేజీని స్థాపించాలన రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ గ్రామంలోని జూనియర్ కాలేజ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజీకి దరఖాస్తులను స్వీకరిస్తారు.

శ్రీమతి గాంధి విజయంతో కాంగ్రెసు (ఐ)లో చీలిక వస్తుందా?

ఆజిమ్‌పూర్, నవంబరు 9. చిక్మగళూరులో శ్రీమతి ఇందిరాగాంధి విజయం కాంగ్రెస్ (ఐ)లో చీలికకు దారి తీస్తుందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ డి. పి. మిశ్రా అన్నారు.

శ్రీమతి గాంధి విజయం శ్రీ సంజయ్ గాంధి తన కార్యకలాపాలను పెంచేందుకు ప్రోత్సాహిస్తుందని, ఆయన్ను అదుపులో పెట్టక పోతే శ్రీమతి గాంధి పార్టీలో చీలిపోతుందని శ్రీ మిశ్రా వివరించారు.

చిక్మగళూరు పలితంపై వ్యాఖ్యానిస్తూ, ఆనతా పార్టీ యిప్పుడు ఐక్యంగా కాంగ్రెసు(ఐ)ని ఎదుర్కోవాలని, జనతాలోని పార్టీలు ఏకంగా వుండకపోతే వాటి గోతులు అవే త్రవ్వుకున్నట్లు అవుతుందని కాంగ్రెసు వృద్ధ నాయకుడు శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీమతి గాంధికి ఆమె గెలుపు ఒక ఆశీర్వాదం లాంటిది. ఇంత వరకు ఆమె షా కమీషన్ ముందుకు రాకుండా పారిపోతూ వచ్చారు. ఇప్పుడామె లోక్‌సభలో తమ విమర్శకులను ఎదుర్కొని తననుతాను సమర్థించుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

కర్నూలులో ఊరేగింపులు

కర్నూలు, నవంబరు 9: శ్రీమతి ఇందిరాగాంధి లోక్‌సభకు గైన సందర్భంలో బుధవారపేటకు చెందిన ఇందిరా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ కె. రాజగోపాల్ నాయకత్వంలో బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు.

వూరేగింపులో మాజీ కవున్సిలర్లు శ్రీయుతులు జె. శివయ్య, అంబారి అయ్యన్న, పొరయ్య, ఆరంతయ్య పాల్గొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధికి శ్రీయుతులు బి. జి. ఎల్లయ్య, ఎం. సి. భుభకర్, జి. సత్య నారాయణ, వై. వి. సుబ్బయ్యనాయుడు తదితరులు టెలిగ్రాములు పంపారు.

టిప్‌టిప్ శ్రీ ఏ. చక్రపాణి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ పలహామండలి అధ్యక్షుడు శ్రీమతి దుర్గా భక్తవత్సలం స్నేహితులకు టెలిగ్రాములు పంపించేస్తారు.

ఐ. ఎన్. టి. యు. సి. జిల్లా విభాగం, ఐ. ఎన్. టి. యు. సి అనుబంధమైన ట్రేడ్ యూనియన్లు అన్నిటితోపాటు, ఇక్కడ ధర్మ పేట, బంగారుపేట, మున్నగు మురికివాడల ప్రాంతాల గుండా జిల్లా విభాగం అధ్యక్షుడు శ్రీ పి. స్. కృష్ణమూర్తి నాయకత్వంలో బ్రహ్మాండమైన వూరేగింపు జరిపింది.

జిల్లా పరిషత్తు కార్యాలయం సమీపంలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ దిష్టిబొమ్మను తగులబెట్టారు. శ్రీమతి గాంధి విజయం బలహీన వర్గాలు, కార్మిక సంఘాలు భూస్వామ్య శక్తులపై సాధించిన విజయమని శ్రీ కృష్ణమూర్తి అన్నారు. చిక్ మగళూరు ఉప ఎన్నిక అసత్య ప్రచారంద్వారా నిర్దిష్టమైన విధానాలను అవుజేయనని తెల్పారు. ఈ ఎన్నిక పలితాన్ని ఒక గుణపాఠంగా స్వీకరించాలన్నారు.

(స్వ. వి)



రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డితో ఆంధ్రప్రదేశ్ హాకీ బృందం

పెన్నా బేసిన్‌కు విడిగా 'జోన్': సుధాకరరావు సూచన

హైదరాబాదు, నవంబరు 9: అనంతపురం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినందున పెన్న జలాలు, తుంగభద్ర ఎగువ కాలువ నీరు పూర్తి వినియోగం కానంపే వున్నందున పెన్నా బేసిన్‌కు విడిగా ఒక "జోన్" ఏర్పాటు చేయడం భవ్యమని మేజర్ ఇరిగేషన్ వాణిజ్య పన్నులశాఖ మంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు ఒక ప్రకటనలో సూచించారు. మైలవరం డాం పోషిత నెముదాయం (కనిగిరి, నంగంపెల్లూరు డెల్టానవ్) తదితర ప్రాంతాలు ఈ ప్రత్యేక జోన్ క్రిందకు రావాలనికోరారు.

మేజరు ప్రాజక్టుల తాలూకు అన్నిఆయకట్టు ప్రాంతాలలోను ఇప్పుడున్న చిన్న, మధ్య తరహా ఇరిగేషన్ పథకాలను చీఫ్ ఇంజనీరు అజమాయిషీక్రింద వుంచాలని, అవిభంగా జలాల పూర్తి వినియోగం జరుగవలసి వుందని తెలిపారు.

ప్రాజక్టుల ప్రధాన కాలువల వెంట, కొద్ది దూరంలోను వరదల తరుణంలో జలాల వినియోగానికి రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టడం అవసరమని— వీలయినచోట్ల— ఒక వేళ అది సాధ్యం కానిచో వంతెనల నిర్మాణానికి అవకాశం వుండాలని స్టానింగ్,దర్యాప్తు దశలోనే ఇది జరగాలని వివరించారు. శ్రీరామ సాగరు వద్ద ఒండ్రు పేరుకుపోవడం దృష్ట్యా తీరం వెంట అదవుల పెంపకం అత్యవసరంగా జరగాలని సూచించారు. ఈ పథకం అటవీ శాఖకు బదలాయించాలని, వచ్చే ఏడాదిలో అడవుల పెంపకానికి వీలుగా "నర్సరీ బెడ్స్" తయారు చేసుకోవడానికి వీలు కలుగుతుందని చెప్పారు. ఏనుగుతొండం చెట్టు వంటివి నీటిలో మునగకుండా వుండగలవని తెలిసిందని కనుక వెంటనే విత్తనాలు సేకరించడానికి వీలుగా పథకం అటవీశాఖకు అప్పగించాలని కోరారు. స్వాధీన పరచుకున్న అన్ని భూములలోను అడవుల పెంపకం జరగాలని తెలిపారు.

రాజబహదూర్ గౌడ్ నిరాహారదీక్ష

హైదరాబాదు, నవంబరు 9: హైదరాబాదులోని ఐ. డి. పి. ఎల్ ఫాక్టరీ సిబ్బంది కోర్కెలను వెంటనే చర్చల ద్వారా పరిష్కరించాలని కోరుతూ ఐ. డి. పి. ఎల్. కార్మికుల సంయుక్తాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఈరోజు ఉదయం ఇక్కడ విశ్వేశ్వరయ్య విగ్రహం సమీపంలో నిరాహారదీక్షను ప్రారంభించారు ఈ ఫాక్టరీ కార్మికులు సమ్మె ప్రారంభించి నేటికి 24వరోజు.

శ్రీ గౌడ్ నిరాహారదీక్ష ప్రారంభించిన సందర్భంలో ఐ. డి. పి. ఎల్. కార్మికులతో పాటు వివిధ ఫ్యాక్టరీలు, సంస్థలకు చెందిన కార్మికులు అక్కడ గుమికూడి తమకోర్కెల పట్ల సానుభూతి కోరుతూ నినాదాలు చేశారు.

డాక్టర్ గౌడ్‌తో పాటు మరో ఇద్దరు కూడా నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఏ. పి. బాంకు సిబ్బంది సమస్యల ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుందర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించక పోతే రాష్ట్రం అంతటా బాంకు సిబ్బంది నిర్ణీత దినం నాడు బాంకింగ్ కార్యకలాపాలను స్తంభింప జేస్తారని హెచ్చరించారు.

సభలు-సమావేశాలు

చిక్‌మగళూరు నియోజక వర్గం నుంచి లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికల శ్రీమతి ఇందిరాగాంధి విజయం సాధించిన సందర్భంగా మొజంజాహిమారెటు ప్రాంతంలో ఆలీకుటీరంలో నేటి సాయంకాలం 5—30 గంటలకు జరిగే ఉత్సవంలో పశుసంవర్ధక శాఖామంత్రి శ్రీ బి. రాందేవ్, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ పి. గంగారెడ్డి, రవాణా శాఖ మంత్రి శ్రీ వెంగళరెడ్డి, వక్ఫ్‌శాఖామంత్రి శ్రీ అహ్మద్ షరీఫ్, మత్స్యశాఖామంత్రి శ్రీ కోకా రామస్వామి, సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. అంజయ్య, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. కృష్ణ, ఎం. ఎల్. ఏ. శ్రీ శివ ప్రసాద్, పూడా చైర్మన్ శ్రీ ఎం. బాలయ్య ప్రసంగిస్తారు.

• • •

నగర యూత్ఫుల్ వ్యవసాయ సంఘం ఆధ్వర్యాన సుల్తాన్ బజార్‌లోని శ్రీ సరసింహామంది రంలో నేటి సాయంకాలం 5 గంటలకు గీతా సందేశంపై శ్రీ వంగిపురపు జగన్నాథ శాస్త్రి ఉపన్యసిస్తారు. ఉదయం 7 గం.కు యాజువలర్యాజ

స్ సర్దార్ వల్లభ్ భాయ్ జాతీయ పోలీస్ అకాడమీ. ఆధ్యర్యాన అకాడమీ ఆడిటోరియంలో ఉదయం 9.30కి శాసనాలు పోలీసులపాత్ర అంశంపై గోష్ఠిని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషన్ ప్రారంభిస్తారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు.

జగదీష్, కమలా మెన్షన్ భారతీయకళల మ్యూజియం ఆధ్యర్యాన అప్పర్ కాలంలో మొగల్ పెయింటింగ్స్ గురించి సొమాజిగూడలోని అడ్మిన్‌స్ట్రేటివ్ స్టడీస్‌కాలేజిలో డాక్టర్ ప్రమోద్ చంద్ర సాయంత్రం 6 గం.కు ప్రసంగిస్తారు.

పట్నా, నవంబరు 9: పాకిస్తాను మాజీ ప్రధాని శ్రీ భుట్టోను విడుదలచెయాలని కోరుతూ 'భుటోర్జిన సంఘం' ఈ నెలాఖరులో జిల్లా ప్రధాన కేంద్రములలో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ చంద్ర శేఖర్ సింగ్ విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో ఇందిరవిజయోత్సవ వేడుకలు, ఊరేగింపులు

హైదరాబాదు, నవంబరు 9: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో శ్రీమతి ఇందిరాగాంధి విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్టు ఇక్కడికి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

హైదరాబాదులో కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు బాణా సంచా కాల్చారు. మిఠాయిలు, పళ్ళు పంచిపెట్టారు.

పవర గ్రామంలో కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు శ్రీ వేంకటరమణ నాయకత్వంలో 'విజయోత్సవ వూరేగింపు' జరుపబడినట్టు కాకినాడ నుండి వార్త వచ్చింది. ఈ వూరేగింపులో హరిజనులు, బలహీన వర్గాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తర్వాత బహిరంగ సమావేశం జరిగింది. సమావేశంలో వక్తలు శ్రీమతి గాంధి విజయం 'ప్రజల విజయం'గా అభివర్ణించారు.

మల్లం గ్రామంలో కూడా ఇదేవిధమైన వూరేగింపు జరిగింది.

నెల్లూరులో శ్రీమతి గాంధి ఫటాన్ని పూలతో అలంకరించి వూరేగింపు తీసుకు వెళ్లారు. ఈ వూరేగింపులో బలహీన వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భజన బృందం కూడా వూరేగింపు వెంట వెళ్లింది.

కొత్తగూడెం పురవీధుల గుండా బలహీన వర్గాల వూరేగింపు జరిగింది. వూరేగింపుకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ (ఐ) సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దేముల లక్ష్మీ నారాయణ నాయకత్వం వహించారు. బూర్గంపాడులో బూర్గంపాడు నమితి మాజీ అధ్యక్షుడు శ్రీ జక్కిం సీతారామయ్యఆధ్వర్యానఇదేవిధమైన వూరేగింపు జరుపబడింది. పాల్వంచలో దప్పులు వాయిస్తూ వూరేగింపు జరిపారు. ఈ వూరేగింపులో 400 మంది పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 9 భారతీయ నృత్యకళాకారులు, రైతు ఇంజన్లు, చిత్రకళ, మొదలైన చిత్రాలతో అచ్చయిన తపాలా బిళ్ళలను భారతదేశం పక్కన బర్మాలో జరిగిన అంతర్జాతీయ తపాలా బిళ్లల సంతలో అమ్మి రూ. 21 వేలు సంపాదించింది. ఈ సంత ఈనెల మొదటి తేదీనుండి 5వ తేదీవరకు ఎస్పెన్‌లో జరిగింది.

ఇందిరకు తిరిగి అధికారం: బ్రిటన్‌లో ఊహాగానాలు

లండన్, నవంబరు 9 చిక్మగళూరు ఉప ఎన్నికలో శ్రీమతి గాంధి చెప్పుకోదగిన మెజారిటీ సాధించి విజయం సాధించడంతో ఆమె తిరిగి అధికారంలోకి రావడాన్ని కల అవకాశం గురించి బ్రిటన్‌లో వూహాగానాలు సాగుతున్నాయి.

శ్రీమతి గాంధి జాతీయ స్థాయి నాయకురాలని మరొకసారి రుజువైనందని, అయితే ఆమె తన పూర్వ ప్రతిష్ఠ సంపాదించి, రాజకీయాలలో కేంద్ర స్థానం సంపాదించడానికి ఇంకా ఎంతో దూరం ఉన్నదని "ది టైమ్స్" పత్రిక సంపాదకీయంలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ఎన్నికలు జరుప వలసిన అవసరం లేనందున, అధికారంలో ఉన్న పార్టీ మరదు ఓటరులను కోల్పోయే అవకాశం లేదని, అంటూ, జనతా నుంచి తమ పార్టీకి ఫిరాయింపులు జరుగడం ద్వారానే, అధికారాలు అన్నారు.

శ్రీమతి గాంధి అధికారంలో లాగలరనేది స్పష్టమని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

ఏది ఏమైనా చిక్మగళూరు పలితం జనతాకు దెబ్బ అనీ, ప్రధాని జేశాయికు ఒక హెచ్చరిక అనీ, టైమ్స్ పత్రిక పేర్కొన్నది.

కాలహాస్ ఆహ్వానం

12వ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తున్న మాజీ ప్రధాని శ్రీమతి గాంధి తమను కలుసుకోవలిస్తే, సంతోషంగా ఆహ్వానించ గలమని, బ్రిటన్ ప్రధాని శ్రీ కాలహాన్ ఒక బ్రిటిష్ ఎం. పి. ద్వారా ఆమెకు కబురు పెట్టారు.

నవంబరు 14వ తేదీన శ్రీమతి గాంధిని ప్రధాని నివాసానికి "టీ"కి ఆహ్వానిస్తారని తెలుస్తున్నది. ఇతర దేశాల మాజీ ప్రధానులకు ఇలాంటి ఆహ్వానాలు పంపడం కొత్తగాదని పేదలు విజయం సాధించారని శ్రీ హషీం పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికుల కోర్కెలపై మార్చి 20-న పార్లమెంటు వద్దకు ఊరేగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 9: అఖిల భారత వ్యవసాయ కార్మికుల కోర్కెలను పార్లమెంటు దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఢిల్లీలోని పార్లమెంటు భవన వద్దకు మార్చి 20వ తేదీన బ్రహ్మాండమైన వూరేగింపు జరుపాలని భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది.

భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 3, 4 తేదీలలో న్యూఢిల్లీలోని యూనియన్ అధ్యక్షులు శ్రీ గుజ్జల ఎల్లా మందారెడ్డి అధ్యక్షతను జరిగాయి.

మార్చి 20వ తేదీన జరిగే ఈ వూరేగింపులో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు లక్షపైగా వ్యవసాయ కార్మికులు పాల్గొంటారనీ, తమ కోర్కెల పత్రాన్ని పార్లమెంటుకు సమర్పించనున్నట్లు, శ్రీ ఎల్లమందారెడ్డి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశములో తెలియచేశారు.

హరిజనులు, ఆదివాసులు, వెనుకబడిన వర్గాలు, ఇతర వెనుకబడిన వర్గాలు,గ్రామీణ పేదలపై జరుగుతున్న అరాచకాలను ఆపు చేయాలనీ, విప్లవాత్మకమైన భూసంస్కరణలను అమలు జరుపాలనీ, సమగ్ర వ్యవసాయ కార్మికుల చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కనీస వేతనాలను చెల్లించాలని కార్మికులు కోరుతున్నారని ఆయన చెప్పారు.

వ్యవసాయ కార్మికులకు ఇళ్ళ స్థలాలను కేటాయించడమే గాక, ఇళ్ళను కట్టుకొనేందుకు గ్రాంటులు ఇవ్వాలనీ, ప్రకటించ బడిన కనీస ఉపేతనాలతో ఉద్యోగం గ్యారంటీ పథకాన్ని చేపట్టాలనేవి కార్మికుల కోర్కెలనీ, ఈ కోర్కెల పత్రాన్ని పార్లమెంటుకు సమర్పించాలనీ భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యవర్గం తీర్మానించిందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పరిశ్రమల విభాగం ఇచ్చిన సమాచారంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఇంటర్‌గ్రేషన్ డివిజన్ నిర్వహించిన ఒక సర్వేలో దేశంలో 1974 నుండి 77 జూన్ వరకు హరిజనులు, తదితరులపై జరిగిన అత్యాచారాలు 41.9 శాతం పెరిగినట్లు, సాధారణ నేరాలు 10 శాతం తగ్గినట్లు వెల్లడైనదని శ్రీ రెడ్డి వెల్లడించారు. హరిజనులు, తదితర వర్గాలపై 1976 లో 5968 అత్యాచారాలు జరిగాగా, 1977 లో 10,879 జరిగినట్లు, 78లో 5952 నేరాలు జరిగినట్లు శ్రీ రెడ్డి వివరించారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు పరచేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నది తమ ముఖ్యకోర్కె అని ఆయన అంటూ, కనీసం ప్రతి తాలూకాకు ఒక ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలన్నారు.

దేశంలో సుమారు 5 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారనీ, తమ యూనియన్‌లో సుమారు 15 లక్షల మంది సభ్యులు ఉన్నారనీ, ఈ ఏడాదిలో ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఆర్. ఎస్. ఎస్. శాఖలకు హాజరవుతున్న మంత్రుల రాజీనామాకురాజ్ డిమాండ్

ఆల్వాబాద్, నవంబరు 9: ఉపఎన్నికలలో జనతా అభ్యర్థులను ఆర్. యస్. యస్. సమర్థించదని సంస్థ అధిపతి శ్రీ బాలాసాహెబ్ దేవరస్ స్పష్టంగా ప్రకటించినందున ఆ సంస్థ శాఖలకు (సమావేశాలకు) హాజరయే వారు మంత్రి పదవులకు రాజీనామా చేయాలని ఇక్కడ బహిరంగ సభలో శ్రీ రాజనారాయన్ డిమాండు చేశారు.

ఎమర్జన్సీ కాలంలో శ్రీ దేవరస్ శ్రీమతి గాంధికి ఒక లేఖ వ్రాస్తూ, 21 సూత్రాల కార్యక్రమం అమల్లో ఆర్. యస్. యస్. కార్యకర్తలు సహాయం చేయగలరని తెలిపారని, 'మీసా' క్రింద నిర్బంధంలో ఉన్న తమ కార్యకర్తలను విడిపించుకోవడానికి ఆయన ఈవిధమైన 'క్షమాపణ' చెప్పుకొన్నారని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరికీ గృహవసతి కల్పిస్తామని వాగ్దానం చేసిన జనతాపార్టీ, ప్రభుత్వంలోకి వచ్చి ఇటీవల ఢిల్లీలో 1500 గృహాలు నేలమట్టం చేసిందని ఆయన అన్నారు.

జాగర్ విమానాల కొనుగోలు నిర్మాణంపై దర్యాప్తుకు అఖిల పక్ష పార్లమెంటరీ కమిటీని నియమించాలని శ్రీ రాజనారాయన్ డిమాండు చేశారు.

శ్రీ రాజనారాయన్ 'సురేష్—సుషమ' వ్యవహారాల గురించి వివరాలు చెప్పడం ప్రారంభించినపుడు సభికుల్లో కొంతమంది వాకౌట్ చేశారు. సభను భంగం చేయడానికి కొంత మంది విఫలయత్నం చేశారు.

రాజ్ నారాయణ్‌కు మరో ఎం.పి. మద్దతు

కేంద్ర జనతా పార్లమెంటరీ పార్టీ నాయకత్వంలో మార్పు రావాలని జనతా పార్లమెంటు సభ్యుడు శ్రీ శారద్ యాదవ్ నేడు కోరారు.

ఆయనభోపాల్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ, శ్రీ మొరార్జీ నాయకత్వములో పార్టీ అల్పసంఖ్యాక వర్గాలు, హరిజనులు, మహిళలు, వెనుకబడిన తరగతుల కు దూరమయిపోయిందన్నారు. జనతా పార్లమెంటరీ పార్టీ త్వరలో సమావేశమై ఈ వర్గాల ప్రజల నందరినీ పార్టీలో కూడగట్టుకొని రాగల సమర్థుడిని నాయకునిగా ఎన్నుకోవాలనీ, ఇటాంటి గుణగణాలు గల నాయకులు పార్టీలో పెక్కుమంది ఉన్నారనీ అన్నారు

శ్రీమతి గాంధి విజయంతో నియంతృత్వ శక్తులు తిరిగి తలెత్తుతున్నాయనీ, ప్రజల పార్టీగా రూపొందడంలో జనతాపార్టీ విఫలం అవుతున్నదనీ, పార్టీ నాయకులలో ఎడతెగని విబేధాలే దీనికి కారణమని అన్నారు.

తుల్ మోహన్‌కు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, నవంబరు 9: పాండిచేరి లైసెన్సుపేపరులో తుల్ మోహన్ రాస్‌కు బెయిల్ ను ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసింది.

స్పెషల్ జడ్జి శ్రీ సింగ్లా విధించిన శిక్ష అమలును న్యాయమూర్తి కృష్ణరాజ సస్పెండ్ చేశారు. శ్రీ తుల్ మోహన్ వ్యక్తిగతంగా రు. 10 వేలకు బాండును, అంత మొత్తానికి వంకరి పూచీకత్తును సమర్పించారు.

ఈ కేసు విచారణకు జనవరి 10వ తేదీన న్యాయమూర్తి, శ్రీ కృష్ణరాజ నిర్ణయించారు.

బాంకాక్, నవంబరు 9: కంబోడియాపై విమానాల ఎంతమందికు దురాక్రమణ జరిపిందీ చైనా గమనిస్తూ వుంటుందని ఉప ప్రధానమంత్రి శ్రీ టెంగ్ పియావో—పింగ్ హెచ్చరించారు.

కొత్త జడ్జీల ప్రమాణస్వీకారం

(ఆంధ్రపత్రిక లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాదు, నవంబరు 9: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన శ్రీ టి. నరసింగరావు, శ్రీ పి.ఎ.చౌదరి, అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన శ్రీ జి.రామానుజులునాయుడు, శ్రీ ఎ. సీతారామరెడ్డి, శ్రీ టి. పి. రామచంద్రరాజు శుక్రవారం ఉదయం 11 గం.కు ప్రమాణ స్వీకారం చేయగలరు.

జీవిత సంగ్రహం

పి. రామచంద్రరాజు

1923 లో విజయనగరంలో జన్మించారు, మహారాజా కళాశాల పట్టభద్రులు. 1944 లో మద్రాసు న్యాయకళాశాల నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీపొందారు. శ్రీ పి. సత్యనారాయణరావు, శ్రీ పి. సత్యనారాయణరాజువద్ద అప్రెంటిస్‌గా పని చేశారు. 1945 లోవృత్తి బాధ్యతలు స్వీకరించారు. అప్రెంటిస్‌గా 1945 లో బార్‌కౌన్సిల్ వారి వర్ ఇ.హెచ్. వాలెస్ బంగారుపతకం సంపాదించారు. శ్రీ వి. కె. జాన్ వద్ద జూనియర్‌గా పనిచేశారు. 1956 లో జిల్లా మునసబుగా నియమితులైనారు. 1959 లో సబ్‌జడ్జిగా1965 లో జిల్లాజడ్జిగా ప్రమోట్ అయారు. 1978 ఏప్రిల్‌లో రిటైరయారు.

అద్దుల సీతారామరెడ్డి

1928 లో జన్మించారు. మహాబూబ్ నగరు జిల్లా ఉండవల్లి గ్రామ వాస్తవ్యులు. 1951 లో నిజాం కళాశాలనుంచి బి. కాం.లో ఉత్తీర్ణులయారు. 1954 లో లండన్‌లో బారిస్టర్ పట్టా పుచ్చుకున్నారు. 1955—56 లో బొంబాయిలో శ్రీ ఎస్. ఎ. పాల్కివాలా వద్ద పని చేశారు. 1956 లో హైదరాబాదులో శ్రీ కె. మాధవరెడ్డి చాంబర్స్‌లో చేరారు. 1968 లో స్వయంగా ప్రాక్టీసు పెట్టారు. 1974 లో ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యారు. అదే ఏడాదిలో బార్ కౌన్సిల్‌కు ఎన్నికైనారు. 1974—79 మధ్య కాలానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రతినిధిగా ఎన్నికైనారు. 1974 కెనడాలో వాంకోవర్‌లో జరిగిన ప్రపంచ న్యాయవాద మహాసభకు ప్రతినిధిగావెళ్లారు. 1960—66 మధ్య శాసనపరిషత్తు సభ్యుడుగా వున్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అంచెనాల సంఘం సభ్యులుగా వున్నారు. 1959—69 మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులు. 1958—70 మధ్య కాలంలో న్యాయ కళాశాలలో అధ్యాపకులు. ఇండియన్ లా రిపోర్టర్‌కు 1970—74 మధ్య కాలంలో సంపాదకులు. బస్తీ భూముల చట్టానికి వ్యాఖ్యానం రచించారు. మంచి క్రీడాకారులు. సెక్యూరిటీ సేవా, విద్యా సంస్థలలో సభ్యులు. అమెరికా, కెనడా, బర్మాలో పర్యటించారు.

గోర్లరామానుజులునాయుడు

శ్రీ గోర్ల రామానుజులు నాయుడు శ్రీకాకుళం జిల్లా సాలూరులో జన్మించారు, విజయనగరం మహారాజా కళాశాలలో బి. ఏ. పరీక్షలోనేకాక 1951 లో ఆంధ్రా యూనివర్సిటీ బి. ఎల్. పరీక్షలో కూడా సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులయ్యారు. కీ. శే.దువ్వూరి నరసరాజువద్ద ఎప్రెంటిసీషిప్పు చేశారు. మద్రాసు హైకోర్టులో 1952 లో న్యాయవాదిగా చేరారు. తరువాత స్వంతంగా ప్రాక్టీసు పెట్టుకొన్నారు. ఆంధ్ర విత్త కళాపరిషత్తు, రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ, జీవిత భీమా సంస్థ స్థాయీ సంఘాలలో సభ్యులుగా పని చేశారు. ఆంధ్రా లా టయిమ్స్ రిపోర్టర్‌గా రెండేళ్ళు, హైదరాబాదు సాయంత్రం న్యాయశాస్త్ర కళాశాలలో 8 ఏండ్లు, బార్ కౌన్సిల్‌లో సభ్యులుగా 3 ఏళ్లు పనిచేశారు.

1967 లో గ్రేడు సెషన్స్ జడ్జిగా నియమితులయినారు. 75 లో గ్రేడ్ 1 కి ప్రమోటయ్యారు. కర్నూలు, అనంతపురం, కడప, నగరాలలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగాను, మెదక్, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో జిల్లా జడ్జిగాను వ్యవహరించారు. కొన్ని నెలలు హైదరాబాదుమెట్రాపాలిటన్ సెషన్స్‌జడ్జిగా ఉండి 77 నవంబరు నుండి సిటీ సివిల్ కోర్టుకి ప్రధాన న్యాయమూర్తులుగా పని చేస్తున్నారు.

కొప్పుల నెలమకులం నుండి రాష్ట్రహైకోర్టుకు న్యాయమూర్తిగా నియమితులైన వారిలో పిలే ప్రథములు.

పి. ఎ చౌదరి

జీవిత సంగ్రహం

న్యాయమూర్తిగా నియమింపబడిన,,, శ్రీ పి. ఏ. చౌదరి గుంటూరు జిల్లా, నర్సరావుపేటలో 1926 లో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం. ఏ. పట్టాను, మద్రాసు విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్ర పట్టాను పొందారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రముఖ న్యాయశాస్త్రవేత్త అలెగ్జాండ్రోవిచ్ కింద అంతర్జాతీయ న్యాయశాస్త్రంలోను, రాజ్యాంగ న్యాయశాస్త్రంలోను రీసెర్చి చేశారు. టిబెట్టు, తదితర విషయాల గురించి ఈయన వ్రాసిన వ్యాసాలు అంతర్జాతీయ శాస్త్రవేత్తల చేత ప్రశంసింపబడ్డాయి.

శ్రీ చౌదరి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 1956 నుండి న్యాయవాదిగా వున్నారు. 1960 లో సుప్రీంకోర్టు న్యాయవాదిగా నమోదయ్యారు. 1978 లో సుప్రీంకోర్టు సీనియర్ లాయర్‌గా గుర్తింపబడ్డారు.

మనదేశంలో ప్రజలకు తమ రాజ్యాంగ హక్కుల లేమిలో పరిగా తెలియవంటే అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోను, సుప్రీంకోర్టులోను పోరాని రాజ్యాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడిన న్యాయవాదిగా శ్రీ చౌదరిని చెప్పవచ్చు. ఏకేసులో ఏ రాజ్యాంగ సమస్య వచ్చినా అక్కడ శ్రీ చౌదరి ఉండేవారు. రాష్ట్ర హైకోర్టులో రాజ్యాంగపరంగా ఇచ్చిన తీర్పులకు శ్రీ చౌదరే కారణమని చెప్పవచ్చు. బైబిల్ బండారు కేసు, లాండ్ రెవెన్యూ టాక్సు చట్టం కొట్టివేసిన కేసు, ముల్కీ నిబంధనలకు సంబంధించిన కేసు, పట్టణ ఆస్తుల చట్టం ఆంధ్రప్రదేశ్‌కు వర్తించదని తీర్పు ఇచ్చిన కేసు, శ్రీ చౌదరి వాదించినవే. రాజ్యాంగ శాస్త్రానికి సంబంధించి గర్వించదగ్గ పుస్తకం బండారూ చౌదరికి ఉంది.

ప్రభుత్వం మారుతుందని అనుకోవడం పసితనం: జ్యోషి

పూనా, నవంబరు 9 చిక్మగళూరు ఉప ఎన్నికలో శ్రీమతిగాంధి గెలవడం వల్ల ప్రభుత్వం మారుతుందను కోవడం పసితనమే— తెలియని తనమేఅవుతుందని మహారాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జ్యోషి వ్యాఖ్యానించారు.

"ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయడానికి శ్రీమతి గాంధి దోహదం చేస్తారా? లేక అందుకు అవరోధం అవుతారా అన్నది యిప్పుడు చూడవలసి వున్నదని శ్రీ జ్యోషి విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

టిడ్కె వ్యాఖ్య

చిక్మగళూరు ఉప ఎన్నిక ఫలితము ఆనతాపార్టీ నాయకత్వంలోని ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ప్రజలు యిచ్చిన తీర్పులనీ, మహారాష్ట్ర సి. పి. ఐ. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. తిడ్కె వ్యాఖ్యానించారు.

ఆనతా మిత్రపక్షాలకు, వాటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు యిచ్చిన తీర్పు

గోడౌన్‌కు వసతి కావలెను

మర్రిపూరు మరియు రాజమండ్రిలో మడ్ కెమికల్స్ మరియు యితర ఐటెము అమ్మివ్యాపారాలు అద్దె పద్ధతిపై కవర్‌చేయబడిన గోడౌన్ ఒకటి ఆయిల్‌అండ్ కెమికల్ గ్యాస్ కమిషన్, కృష్ణాగోదావరి ప్రాజెక్టు,రాజమండ్రివారికి వెంటనే కావలసి యున్నది. కోరుతున్న మొత్తం ఫ్లింత్ ఏరియా 12500 చదరపు అడుగులు. సదరు గోడౌనులు అద్దెకివ్వదలచిన వారు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఒ. ఎస్. టి. సి., ప్రకాష్ నగర్, రాజమండ్రి వారికి లేదా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌ఇంజినీర్ (సివిల్), ఒ. ఎస్. టి. సి., మర్రిపూరు వారికి పూర్తి వివరములతో ఏ పనిరోజునైనను కలుసుకొన వచ్చును. లేదా పోస్టు ద్వారా ప్రాజెక్టు మేనేజర్, ఒ.ఎస్.టి.సి., ప్రకాష్‌నగర్, రాజమండ్రి వారికి వ్రాయవచ్చును.



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా మదకశిర బహిరంగసభలో కావనసభ్యులు శ్రీ తిమ్మారెడ్డి (వసంగిస్తున్న దృశ్యం తదితరులు, బి. జి. వో. శ్రీ లక్ష్మీకాంతం, శ్రీ ఆర్. కె. వాగీశ్వరరావు చిత్రంలో వున్నారు.

విజయవంతమైన 19 వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు 2.30, 6.15 & 9.30

సుదర్శన్ 35 ఎం ఎం (ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు) రోజూ ఉ. 11.00 గం.ల ఆటతో రెగ్యులర్ షో రేట్లపై

కమల్ (హైదరాబాదు) అంజలి (సికిందరాబాదు)
కాకతీయ (వరంగల్) వెంకటలక్ష్మి (ఖమ్మం)
రోజ్ (కరీంనగర్) శ్రీనివాస (మిర్యాలగూడ)

విజయవంతమయిన 8 వ సంయుక్త వారము!

రోజూ 3 ఆటలు: 2—30, 6.15 & 9.30

వెంకటేశ (ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాదు) మీరా (ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు) అజంతా (సికిందరాబాదు)
దుర్గాకళామందిర్ (వరంగల్) అంబే పిక్చర్‌ప్యాలెస్ (ఖమ్మం) వెంకటేశ్వర (కరీంనగర్)

అడ్వాన్సు బుకింగ్:— అన్ని థియేటర్లలోను రోజూ ఉ. 11 గంటల నుండి సా. 1 వరకు & సా. 4 గం.నుండి 5.30 గంటల వరకు పై తరగతులకు కలదు.



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు

కళ్యాణదుర్గం

రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా కళ్యాణదుర్గంలోని కార్ట్ మ్యాక్సు ఆవరణలో సభ జరిగింది. మండల వికాసాధికారి శ్రీ జి. కొండయ్య పతాకావిష్కరణ చేశారు. అంతకు ముందు పాఠశాల బాలబాలికలు పాట్టు శ్రీరామములు చిత్రపటాన్ని పటంలో పూలేగించారు.

సాయంత్రం జరిగిన సభకు తాసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు సైనిక మ్యూజిక్ మేజర్ సేటి శ్రీ ఎస్. మనోహరం బహుమతులు పంచి పెట్టారు. తాలూకా సీరు సంబంధాల అధికారి శ్రీజి. నరసింహులను స్వాగతం చెప్పారు. శ్రీ దరియా టాకీస్ వందన సమర్పణ చేశారు.

అనంతపురం

రాష్ట్రావతరణ దిన సందర్భాన్ని పురస్కరించుకొని అనంతపురంజిల్లా ఎల్లనూరులో కొత్త టెలిఫోను ఎక్స్ఛేంజి ప్రారంభం జరిగింది. కందుకూరు జిల్లపల్లి గార్లదిన్నె గ్రామాలను పబ్లిక్ టెలిఫోను ద్వారా అనంతపురంతో కలిపారు. అదేవిధంగా హిందూపురం కదిరి గుంతకల్లు నగరాలను కల్లుమరి పట్టం కమలాపురం సెనగల గూరూరు గ్రామాలతో కలిపారు. కదిరి ఎక్స్ఛేంజిని కలుపుతూ కూటగల్లులో పబ్లిక్ టెలిఫోన్ ఏర్పాటు చేశారు.

బనగానపల్లె

బనగానపల్లెలో రాష్ట్ర అవతరణ దిన సందర్భమున తాలూకా కార్యాలయ ఆవరణలో సైనిక మ్యూజిక్ మేజర్ సేటు శ్రీ కె. ఎం. మన్నార్ పతాకావిష్కరణ చేశారు. పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు ఆయన పంచిపెట్టారు. యితర ప్రభుత్వ కార్యాలయములలో కూడా జాతీయ పతాకాలు ఎగుర వేశారు. సాయంత్రము జూనియర్ కళాశాలలో జరిగిన బహిరంగ సభకు శ్రీ మర్చార్ అధ్యక్షత వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. డి. కృష్ణమూర్తి, కళాశాల కమిటి ప్రెసిడెంటు శ్రీ పి. రామమోహనరెడ్డి సెక్రటరీ శ్రీ గాలి సుబ్బారెడ్డి పురప్రముఖులు శ్రీ అలిబవాజీ హైదర్‌బేగ్, శ్రీ ఏ. సి. నంద రామయ్య, శ్రీ శాకిఖాన్ మాట్లాడారు.

కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్ర చరిత్ర— సాధించిన ప్రగతి" అను శీర్షికపై వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించబడినాయి. సైనిక మండల వికాసాధికారిణి శ్రీమతి పి. పార్వతి దేవి విజేతలకు బహుమతులను పంచిపెట్టారు. తరువాత కళాశాల లెక్చరరు శ్రీ యం. ముస్తాఫా వందన సమర్పణ చేశారు. సైనిక తాసిల్దారు, వారి సిబ్బంది తాలూకా సీరు సంబంధశాఖాధికారి సహకారముతో ఇవి జరుపబడినాయి.

అమరావతి

ఆంధ్ర రాష్ట్రావతరణోత్సవ సందర్భముగా కమలాపురము హైస్కూలులో హెడ్మాస్టరు శ్రీ కొండయ్య అధ్వర్యములో వేంపల్లి రెలుగు పంచిరుడు శ్రీ భూలపురి బాల మిత్ర రాయుడు అష్టావధానము నిర్వహించారు. అవధాని యాశుకవితా ప్రతిభా విశేషమును అవధాన ప్రశస్తి క్రమమును శ్రీ తిమ్మప్ప రాయుడు వివరించారు. శ్రీ నాగభూషణరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తిమ్మప్ప నాయుడు, మిగడ నరసింహారెడ్డి, కాశిపట్ల సుబ్బరామశర్మ, వేంకట సుబ్బయ్య, కృష్ణ సాగర్, సుబ్బు, శుభ్రకుంట శేష్, సుధా శాస్త్రి ఉపన్యాసములు గావించారు. కమలాపురము శ్రీ జె. సుబ్బారెడ్డి కాశీరు శాలువలో వందన తాంబూలములతో సముచిత రీతిని సత్కరించిరి. శ్రీ వై. ఆవులిరెడ్డి వందన సమర్పణ చేశారు. పీఠపు పాటకాం కార్యక్రమములు జరిగినవి.

రాయచోటి

సైనిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సభకు సైనిక స్వాతంత్ర్య సమర యోధులు ఏ. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. రాయచోటి దపాసీల్ దారు శ్రీ ఆర్. రామస్వామి, బి.డి.ఓ., శ్రీ వి. సత్యనారాయణ మూర్తి, రేనాటి ఆర్మీ స్టేషన్ ఇంజనీరు శ్రీ ఎల్. వాసుమంతరెడ్డి, ఎస్.బి.ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ సి. వెంకటరెడ్డి రాష్ట్రంలో వివిధ రంగములలో సాధించిన అభివృద్ధిని గురించి వివరించారు. తరువాత కవి సమ్మేళనం జరిగింది. సర్వశ్రీ ఎస్. శివశంకర్, డి. వెంకట స్వామిరాజ, యస్. హమీదుద్దీన్, శ్రీమన్మూర్తి పాల్గొన్నారు. వీరు తమ రచనలను సభకు చదివి వినిపించారు. ప్రిన్సిపాల్ శ్రీ యం. రంగయ్యవాయుడు కవులను దుశ్శాలువతో సన్మానించారు. వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ వేనుగోపాల్‌రెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

తెలుత తాలూకా సీరు సంబంధ శాఖాధికారి శ్రీ యం. వెంకటా చలం స్వాగతం పలికారు.

ఆలూరు

ఆలూరు రెవిన్యూ—సీరు సంబంధాల శాఖ అధ్వర్యమున ఆంధ్ర రాష్ట్ర అవరిణ దినోత్సవము పురాణి యం. ఎల్. ఏ. శ్రీ పి. దొరస్వామి రావు అధ్యక్షతన జరిగింది. తాసిల్దారు శ్రీ నరసింగరావు బి.డి.ఓ. శ్రీ సి. రామిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ లక్ష్మణరావు, గిడ్డైరు తాసిల్దారు శ్రీ కె. పాండురెడ్డి సభలో మాట్లాడారు.

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయిని శ్రీమతి అన్నపూర్ణమ్మ అన్నార్థావ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో నెగ్గిన విద్యార్థులకు శ్రీ పి. రాజేంద్ర రావు బహుమతులు పంచారు. తాలూకా సీరు సంబంధాల శాఖాధికారి శ్రీ బి. అంజనేయులు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

వెంకటాపురం

మూతూరు తాలూకా వెంకటాపురంలో తాలూకా సీరు సంబంధాధికారి కార్యాలయము వద్ద శ్రీ ఎస్. ఆర్. ఆర్. కె. వి. వి. ఆర్. శుభ్రమణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో జాతీయ పతాకం ఎగురవేసినారు. తాలూకా సీరు సంబంధాధికారి శ్రీ టి. వి. రాజేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

కుప్పం

తాలూకా సీరు సంబంధ శాఖ ఆధ్వర్యాన అక్కడ కవి సమ్మేళనం జరిగింది. శ్రీ డి. వి. గోపాలరావు అధ్యక్షత వహించారు. సీరు సంబంధాల అధికారి శ్రీ కుందాల రామకృష్ణయ్య సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కవులను ప్రోత్సహించాలన్నారు. ముఖ్య అతిథి శ్రీ బి. ఎస్. రాము, అవధాని పుష్పగిరి మునికృష్ణయ్య, శ్రీ మురారి రెడ్డి వంటి కవులు తమ రచనలతో సత్కరించారు. సన్మానితులు తమకు జరిగిన సత్కారానికి ఉచిత రీతిన సమాధానమిచ్చారు. తరువాత సినిమా ప్రదర్శించబడింది.

ప్రధాని రాజీనామాకు జనతా నాయకుని డిమాండ్

లక్నో, నవంబరు 9 :

చిక్‌మగళూరు ఉప ఎన్నికలో జనతాపార్టీ అభ్యర్థి ఘోర పరాజయం పొందిన తరువాత ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రాజీనామా చేయవలసిందిగా పార్లమెంటుసభ్యుడు ప్రముఖ జనతాపార్టీ నాయకుడు శ్రీ షిబ్బన్ లాల్ సక్సేనా డిమాండ్ చేశారు.

శ్రీ దేశాయికి, ఆయన కేబినెట్ మంత్రులకు ఏమాత్రం నిజాయితీఉన్నా వారు వెంటనే రాజీనామా తప్పనిసరిగా చేసి జనతా పార్లమెంటరీ పార్టీ కొత్త నాయకులను ఎన్నుకోవటానికి వారు పార్టీని వదలి వెళ్ళవలసిందిగా ఒక పత్రికా ప్రకటనలో శ్రీ సక్సేనా కోరారు.

ఇందిర గెలుపుపట్ల వినోబాభావే హర్షాతిరేకం

వార్ధా, నవంబరు 9 :

జనతా అభ్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్‌పై, శ్రీమతి ఇందిరాగాంధి విజయం సాధించిందన్న వార్త అందచేసినప్పుడు ఆచార్య వినోబాభావే సంతోషంతో చప్పట్లు కొట్టారు.

ప్రస్తుతం వచ్చిన ప్రతాన్ని అవలంబిస్తున్న ఆచార్య చాలా సంతోషంగా ఉన్నట్లు కన్పించారు.

శ్రీమతి గాంధి (పెద్ద) బొమ్మలో వార్ధా జిల్లా కాంగ్రెసు (ఐ) కమిటీ వారు నగరంలో ఊరేగింపు జరిపారు.

ఇందిర అదృష్ట అంకె 5

న్యూఢిల్లీ, నవంబరు 9 :

చిక్‌మగళూరు పార్లమెంటరీ ఉపఎన్నికలో విజయం సాధించిన శ్రీమతి ఇందిరా గాంధికి జయప్రదమైన సంఖ్య 5 అని రుజువైంది.

పోలింగ్ రోజైన 5 వ తేదీన జరిగింది. శ్రీమతి గాంధి ఎన్నికల చిహ్నం 'హస్తం' (ఐదు వేళ్ళు), బ్యాలెట్ పత్రంలో ఆమె పేరు ఐదో స్థానంలో ఉంది.

లోక్‌సభ రద్దుకు కల్పనాథ్ డిమాండ్

బెంగుళూరు, నవంబరు 9 :

చిక్‌మగళూరు, ఉపఎన్నికలో శ్రీమతి గాంధి గెలుపొందిన కారణంగా లోక్‌సభను రద్దు చేసి మళ్ళీ ఎన్నికలు జరపాలని, కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కల్పనాథ్‌రాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆయన ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ జనతాపార్టీ రుగ్ణ ఎన్నికను జాతీయమైన, ప్రభుత్వంలో కూడుకున్న ఎన్నికగా భావించిందని తెల్పారు. కేంద్ర మంత్రులలో దాదాపు సగం మంది ఎన్నికల ప్రచారం సాగించారని, శ్రీమతి గాంధిని వోడించడానికి ఆపార్టీ కోటానుకోట్ల రూపాయిలు ఖర్చు పెట్టిందని అన్నారు. కాని ఆ లోక్‌సభలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో శ్రీమతి గాంధి అఖండ విజయాన్ని సాధించారని తెల్పారు.

లోక్‌సభను రద్దు చేయాలని కర్నాటక శాసనమండలి ఉపాధ్యక్షుడు పి. ఐ. సి. సి. (ఐ)సభ్యుడు శ్రీఆర్. జి. బాగేర్దార్ కూడా కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధిని సన్మానించడానికి కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ రేపు సాయంత్రంలో ఢిల్లీ సమావేశమవుతుందని శ్రీ కల్పనాథ్‌రాయ్ పి. టి. ఐ.విలేఖరికి తెలియజేశారు.

అలిఘడ్‌లో తిరిగి కర్ఫ్యూ

లక్నో, నవంబరు 9:

అలిగడ్ పట్టణంలో తిరిగి అల్లర్లు కర్ఫ్యూలో సడలింపుతో మళ్ళీ కర్ఫ్యూ విధించబడింది.

శ్రీమతి ఇందిరకు విజయం తేలాక్షిన వోట్లు ఐదు స్థానాల్లోనివి. (77,333 వోట్లు). సంఖ్యా శాస్త్ర రీత్యా కూడా ఈ మొత్తాన్ని కూడితే ఐదు వస్తుంది.

అజీర్ణం వల్ల మీరు బయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని-తిరిగి తినడం ప్రారంభించండి

సి.జె.హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా-700 001.

10 నవంబరు ఉదయం ఆటతో విడుదల!

తిరుపతి .... జ్యోతి టాకీస్
కర్నూలు .... నేతాజి
అనంతపూరు ....శాంతి థియేటర్

పముఖ సాహిత్య మాసపత్రిక 'భారతి' చదవండి!

బాట్లిబాయ్ 86ఏళ్ళుగా పేరెన్నికగన్నది



ఫీల్డ్ మార్షల్ స్లో-స్పీడ్ డీజిల్ ఇంజన్
6 హెచ్.పి. మరియు 8 హెచ్.పి.

- భారతదేశంలోనూ, విదేశాలలో కూడా ప్రజాదరణ పొందినది. భారతదేశంలో 35,000 పైగా అమ్ముడైనవి. 5000 పైగా ఎగుమతి చేయబడ్డాయి.
- తక్కువ స్పీడ్. పనితనం తక్కువ అడుగుదల, అప్పుడిచేసే సేవ.
- నిరంతరం పని చేసేందుకు అనువుగా డిజైన్ చేయబడినది.
- ఇంజన్‌కు ఇతర పనులకు కూడా ఉపయోగించవచ్చును. ప్రక్కన, పుల్లలు మొదలైన వాటి కోసం.

తయారుచేయువారు: పటేల్ మెన్యుఫేక్చరర్స్, రాజకోట్
మార్కెట్ చేయువారు: BATLIBOI బాట్లిబాయ్ & కంపెనీ లిమిటెడ్
మా హెడ్ ఆఫీస్, వాల్చంద్ కోర్ట్, సికింద్రాబాద్ 500 003.
10-16-456, బాబు జగజీవన్‌రామ్ రోడ్, విజయవాడ 520 001.
భారతదేశమంతటా విస్తరించిన బ్రాంచీలు, డీలర్లు.

బాట్లిబాయ్ డీలరు మీకు తగిన సలహా ఇస్తారు.

BB-76/a TEL-R

5-11-78 తేది సాయంత్రం 6 గంటలకు
గుడివాడ, కవిరాజ కళామందిరంలో

గౌ॥ శ్రీ మాగంటి అంకినీడు, M. P.
గౌ॥ శ్రీ కళారి సత్యనారాయణరావు, M.L.A.
శ్రీమతి మనోరమ దేవి, M.A. గార్ల సమక్షములో జరిగిన మా

జనతా - 9వ డ్రా ---- మహిళా - 3వ డ్రా ఫలితములు

జనతా గ్రూపు

మొదటి బహుమతి—రు. 1,000. పాస్‌బుక్ నెం. 30141 — రెండవ బహుమతి రు.500. పాస్‌బుక్ నెం.32639
ఈ క్రింది నంబర్లలో అంతమయ్యే ప్రతి పాస్‌బుక్‌కు బోనస్ బహుమతి రు. 10.
169, 495, 673, 822, 930, 335

మహిళా 3వ డ్రా

మొదటి బహుమతి—రు.5,000, పాస్‌బుక్ నెం. 13866
రెండవ బహుమతి రు. 1000, పాస్‌బుక్ నెం.13591
మూడవ బహుమతి—రు.500, పాస్‌బుక్ నెం. 02974.
పై బహుమతుల విజేతలు హెడ్ ఆఫీస్‌కు వ్రాసి క్లయిం ఫారములను పొంది క్రైజా మొత్తములను 90 రోజులలోపు పొందవలెను.

గోదావరి సేవింగ్ సిండికేట్
H. O. రాజమండ్రి-533 101.
పోస్ట్ 3383

DIMPLE/GSS/TEL/1873

WE TOO THE MEMBER OF RESERVE BANK OF INDIA AND THE DEPOSIT INSURANCE CORPORATION LIKE OTHER BANKS



YOUR MONEY IS SAFE LIKE IN OTHER NATIONALISED AND SCHEDULED BANKS

WE OFFER YOU THE MOST PROFITABLE SAVING SCHEMES EVER DEVISED

.....THEY EARN YOU HANDSOME INTEREST EFFORTLESSLY CHOOSE THAT SUITS YOU

Tel: 267696 314032

Telex 031-4280

THE BANK OF JANATA SAHAKARI BANK LTD.
KRISHNA NIWAS 502, KALBA DEVI ROAD, BOMBAY 400 002

నేడే చూడండి...



నవల: రు. 3-50 లు। నవలలకు: సర్వోదయ పబ్లిషర్సు, విజయవాడ-2



శ్రీలంకలో స్వేచ్ఛా వాణిజ్య మండలం: జయవర్ధనే వెల్లడి

మద్రాసు, నవంబరు 9: మహాత్మాగాంధి నాయకత్వాన సాగిన స్వాతంత్ర్య పోరాటం శ్రీలంక వంటి దేశాల ప్రజలను కూడా ప్రభావితులను చేసి స్వాతంత్ర్య పోరాటంలోకి దింపగలిగిందని శ్రీలంక అధ్యక్షులు శ్రీ జయవర్ధనే చెప్పారు. తమిళనాడు గవర్నరు నిర్వహించే విందులో మాట్లాడుతూ 1947 నుంచి గాంధిజీ, నెహ్రూలతో తమకు గల పరిచయాన్ని గుర్తు చేశారు. వార్ధా జైలు నుంచి శ్రీనివాస్ వాసిన లేఖలు తమ వద్ద ఇంకా వున్నవని తెలిపారు. శ్రీలంక, భారతల ప్రజలు సోదరులని, ఇరువురి బంధం ఉభయ దేశాలు ఉన్నంతకాలం కొనసాగుతూనే వుంటుందని పూర్వించారు.

మోక్షం గ్రహిస్తూ గవర్నరు శ్రీ ప్రభుదాస్ పట్వారి శ్రీ జయవర్ధనే రెండు దేశాల మైత్రి బంధాలను దృఢతరం గావించగలరని చెప్పారు. 'సమర్థక కుటుంబం అనే గాంధిజీ ఆశయాన్ని ఆచరణలో సాధించడంలో రెండు దేశాలు ముందు వరసలో నిలవగలవని ఆశను వ్యక్తం చేశారు.

శ్రీలంక అధ్యక్షులు నిత్య చెట్టు క్రింద కూర్చుని వున్న గౌతమబుద్ధుని కొయ్య విగ్రహాన్ని, శ్రీమతి జయవర్ధనేకు కాంస్య విగ్రహాన్ని గవర్నరు బహూకరించారు.

రాజభవన్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ శ్రీ జయవర్ధనే శ్రీలంకలో పిర్యాటు నోయిదలచిన స్వేచ్ఛా వాణిజ్య మండలంలో పెట్టుబడులు పెట్టదలిచేవారి విషయంలో అవరోధంగా వున్న చట్టాలను నిబంధనలను సవరించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరారు. శ్రీలంక వాణిజ్యమంత్రి త్వరలో భారత ప్రభుత్వంతో సంప్రదించి దీనిని తెలియ చేశారు. ఇలా పెట్టుబడులు పెట్టే వారికి శ్రీలంక ప్రభుత్వం పన్నుల తగ్గింపు, జాతీయీకరణ చేయకుండా వుండడం వంటి సదుపాయాలు కల్పిస్తుందని హామీ నిచ్చారు. గ్రేటర్ కొలంబో అరిక పియాలసంఘం వారు ఒక పన్నెండు కోటి రూపాయలు వుంటుందని భావించారు. శ్రీలంకలో 200 జ.మై పరిశ్రమం తో స్వేచ్ఛా వాణిజ్యం క్రిందకు గల దన్నారు. భారతకు చెందిన 35 మంది ఇక్కడ పరిశ్రమలు ప్రారంభ స్తారనిచెప్పారు.

ఆసియా సమిష్టి పోటీ పిర్యాటు, అభివృద్ధికి ప్రాంతీయ స్థాయిలో సహకారం అవసరమని నొక్కి చెప్పారు. శ్రీలంకముస్లింలు తమిళులు ప్రభుత్వంతో సహకరిస్తున్నారని, తెలిపారు.

అనంతపురంలో రాష్ట్రస్థాయి వాల్మీకి సంఘ సభలు

అనంతపురం, నవంబరు 9: ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సేవా సమితి కార్యవర్గ కార్యకర్తల సమావేశము ఈనెల 11న అనంతపురం పట్టణ ఉలిత కలా పరిషత్తులో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సేవా సమితి అధ్యక్షులు శ్రీ కె. పాయన్న అధ్యక్షతలో జరుగనుంది. పార్లమెంటు సభ్యులు శ్రీ డి. పుల్లయ్య, బల్లారిబిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు శ్రీ జి. హనుమంతయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.